"లేచింది.. నిద్ర లేచింది మహిళా లోకం.. దద్దరిల్లింది పురుష ప్రపంచం".. అంటూ గుండమ్మ కథ సినిమాలోని ఎన్టీఆర్ పాట మహిళల్లో ఆత్మవిశ్వాసాన్ని ఇనుమడింపజేసింది.

"చిలక కొట్టుడు కొడితే చిన్నదానా.. పలకమారి పోతావే పడుచుదానా" అంటూ యమగోల సినిమాలోని ఈ పాట కుర్రకారు హృదయాలను కట్టిపడేసింది.



సుమధురం

వైభవంగా ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకలు

- అలరించిన అలనాటి మధుర గీతాలు
- సందడి చేసిన సినీ, రాజకీయ రంగ ప్రముఖులు

ఇలా ఎన్టీఆర్ సినిమాల్లోని ఎన్నో ఎన్నెన్నో అద్భుత సినీ గీతాలు నాటి నుంచి నేటి వరకు సినీ అభిమానులకు వినోదాన్ని పంచుతూనే ఉన్నాయి. ఎన్టీఆర్ సినీ జీవితం 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పోరంకిలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల వేళ ఆ మధుర గీతాలు మరోసారి ఎన్టీఆర్ అభిమానుల హృదయాలను దోచుకున్నాయి. ఎన్టీఆర్ సినిమాల్లోని చారిత్రక పాటలకు సత్య అండ్ టీం వారి నాటకరూప ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. 'ఏ పేరు వింటే తెలుగోడు తన రొమ్ము విరుచుకొని'... అనే సాగర్ రచించిన ఎన్టీఆర్ యాంథమ్‌ను ప్రదర్శించినప్పుడు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది. ప్రముఖ నటి, అలనాటి అందాల తార జయప్రద, నటి ప్రభ, దివంగత సినీ హీరో కృష్ణంరాజు సతీమణి శ్యామలాదేవి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఐపీఎస్ ఏబీ వెంకటేశ్వరరావు, మాజీ స్పీకర్ ప్రతిభా భారతి, సీనియర్ నేత నన్నపనేని రాజకుమారి, ఎంపీ కేశినేని చిన్ని, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, గద్దె రామ్మోహన్‌రావు, యార్లగడ్డ వెంకట్రావు, వసంత కృష్ణప్రసాద్, వర్ల కుమార్ రాజా, శ్రీరాం రాజగోపాల్, కొలికపూడి శ్రీనివాస్, కామినేని శ్రీనివాస్, టీడీపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు నెట్టెం రఘురాం, ప్రముఖ నటుడు బాబూమోహన్ తదితరులు పాల్గొన్నారు.



ఎన్టీఆర్‌కు నివాళులర్పిస్తున్న సీఎం చంద్రబాబు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ, కృష్ణంరాజు సతీమణి శ్యామల, హీరోయిన్లు జయప్రద, ప్రభ, టీడీ జనార్దన్, ఎమ్మెల్యేలు బోడే ప్రసాద్, యార్లగడ్డ వెంకట్రావు, వసంత కృష్ణప్రసాద్, కామినేని శ్రీనివాస్



డోకిపర్రులో సీఎం చంద్రబాబు

డోకిపర్రు భూ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రికి ఆలయ వేద పండితులతో వేద ఆశీర్వచనాలు పలికారు. ఆలయ ధర్మకర్తలైన కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు ఆయనకు వేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని, స్వామి లడ్డూ ప్రసాదాన్ని బహూకరించారు. 6లో

ఉత్సాహంగా శ్రీమతి అమరావతి పోటీలు 8లో

కూటమి హవా!

నీటి సంఘాల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీ మద్దతుదారుల విజయం

ఎన్టీఆర్ జిల్లాలో 242.. కృష్ణాజిల్లాలో 209 సాగు నీటి సంఘాలకు ఎన్నికలు

- తొమ్మిది చోట్ల ఆగిన ఎన్నికలు.. సరిహద్దు పంచాయితీతో కొయ్యూరు ఎన్నిక వాయిదా
- టీడీపీలో ఆధిపత్య పోరుతో పలుచోట్ల గొడవలు.. పెడనలో ఎన్నికల అధికారిపై కత్తితో దాడి



మచిలీపట్నం మండలం పోతిరెడ్డిపాలెంలో ఎన్నికైన నీటి సంఘాల అధ్యక్షులు

సాగునీటి సంఘాల ఎన్నికల్లో 'కూటమి' అభ్యర్థుల హవా కొనసాగింది. అధికశాతం స్థానాలను టీడీపీ, జనసేన, బీజేపీ మద్దతుదారులే దక్కించుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 242, కృష్ణాజిల్లాలో 209 నీటి సంఘాలకు ఎన్నికలు నిర్వహించారు. తొమ్మిది చోట్ల గొడవలతో, ఒక చోట కోరం లేక ఎన్నికలు వాయిదా పడ్డాయి. టీడీపీలోని ఆధిపత్య పోరు కారణంగా పెడనలో ఎన్నికల అధికారి కత్తిదాడిలో గాయపడి ఆస్పత్రిపాలయ్యారు.

(విజయవాడ - ఆంధ్రజ్యోతి) : ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లో సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంత వాతావరణంలో ముగిశాయి. కొన్నిచోట్ల టీడీపీ నేతల మధ్య వర్గపోరు కారణంగా ఎన్నికలు వాయిదా పడ్డాయి. మరికొన్ని చోట్ల నామినేషన్లు దాఖలు కాకపోవడంతో ఎన్నికలు జరగలేదు. ఎన్నికలు ఎక్కువశాతం ఏకగ్రీవమయ్యాయి. ఈ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలను కూటమి మద్దతుదారులు కైవసం చేసుకున్నారు. ఎన్టీఆర్ జిల్లాలో 1,978 ప్రాదేశిక నియోజకవర్గాలు ఉండగా 242 సాగునీటి సంఘాలు ఉన్నాయి. కృష్ణాజిల్లాలో 2,317 ప్రాదేశిక నియోజకవర్గాలు ఉండగా 209 సాగునీటి సంఘాలు ఉన్నాయి. మొత్తం మీద ఆరు చోట్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి.

కోరం లేక ఎన్నిక వాయిదా

బాపులపాడు మండలంలోని నాగార్జునసాగర్ డబ్ల్యూఏ(వాటర్ యూజర్స్ అసోసియేషన్) 104 కొయ్యూరుకు 12 పీసీలు ఉండగా ఆరు ఏలూరు జిల్లా పల్లెర్లమూడిలోను, మరో ఆరు కృష్ణాజిల్లా కొయ్యూరు, మడిచర్ల, బొమ్ములూరులో ఉన్నాయి. ఓటర్ల జాబితాలోని తప్పులతోపాటు అధికారుల ఆదేశాల మేరకు 6, 7 పీసీలకు అటు పల్లెర్లమూడిలోను, ఇటు కొయ్యూరులోను ఎన్నికలు జరిగాయి. దీనితో పల్లెర్లమూడి గ్రామానికి చెందిన రైతులు తమకే అత్యధిక పీసీలు ఉన్న కారణంగా అధ్యక్ష ఎన్నికలు పల్లెర్లమూడిలోనే జరగాలని పట్టుబట్టారు. అదే సమయంలో మడిచర్ల, కొయ్యూరు, బొమ్ములూరు గ్రామాలకు చెందిన రైతులు కూడా కొయ్యూరు డీసీగా పేరు ఉందని అందుకే కొయ్యూరులోనే ఎన్నిక జరగాలని పట్టుబట్టారు. చివరికి అధ్యక్ష ఎన్నికల్లో కోరం లేని కారణంగా ఎన్నిక వాయిదా వేశారు.

టీడీపీ రెండు వర్గాల ఘర్షణ

మైలవరం నియోజకవర్గం గణపవరం గ్రామంలో తూర్పు చెరువు నీటి సంఘానికి ఆరుగురు టీసీ(ప్రాదేశిక నియోజకవర్గం)లు ఉండగా, దీనికి టీడీపీ, వైసీపీ నుంచి నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ గ్రామంలో టీడీపీ రెండు వర్గాలుగా చీలిపోయింది. బుజ్జిరెడ్డి, నంబూరి శ్యాంప్రసాద్ ఒక వర్గంగా ఏర్పడ్డారు. ఉదయం నుంచి ఎన్నిక వాయిదా వేయాలని పట్టుబట్టారు. రెండో వర్గంగా ఉన్న అక్కుల రమణారెడ్డి వర్గం పోటీకి దిగింది. దీంతో వైసీపీ పోటీకి సై అంది. నాలుగు వైసీపీకి, రెండు రమణారెడ్డి వర్గానికి ఇచ్చుకునేలా ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ నామినేషన్లను రిటర్నింగ్ అధికారి ఆనందకుమారికి అందజేశారు. ఉదయం ఎనిమిది నుంచి తొమ్మిది గంటల వరకు నామినేషన్ల స్వీకరణకు గడువు ఉంది. టీడీపీ రెండు వర్గాలు ఘర్షణ పడటంతో ఆర్వో నామినేషన్లు స్వీకరించలేదు. 12.30 గంటల తర్వాత పోలీసులు రావడంతో ఆర్వో నామినేషన్లు స్వీకరించారు. సమయం దాటిన తర్వాత నామినేషన్లను ఎలా స్వీకరిస్తారని టీడీపీలోని బుజ్జిరెడ్డి వర్గం ఆందోళనకు దిగింది. దీంతో ఆర్వో ఎన్నికను వాయిదా వేశారు. ఎన్నికను ఎందుకు వాయిదా వేశారో రాతపూర్వకంగా లేఖ ఇవ్వాలని వైసీపీ వర్గీయులు ఆందోళనకు దిగారు.

రెండు ఓట్లే వచ్చాయని..

పెడన మండలం నందిగామ నీటి సంఘం ఎన్నికల్లో ఎన్నికల అధికారి మధుశేఖర్‌పై కత్తితో దాడి చేశారు. టీడీపీలో ఆధిపత్య పోరు కారణంగా ఈ ఘటన జరిగింది. టీడీపీ మండల అధ్యక్షుడు చల్లపాటి ప్రసాద్ బలపర్చిన పామర్తి వెంకటేశ్వరరావుకు రెండు ఓట్లు రావడంతో రెచ్చిపోయిన వెంకటేశ్వరరావు ఎన్నికల అధికారి చేతిలో ఉన్న కాగితాలను లాక్కుని చింపేశారు. ఆయనపై కత్తితో దాడి చేశారు. గాయపడిన మధుశేఖర్‌ను ఆసుపత్రికి తరలించి, నందిగామ నీటి సంఘం ఎన్నికలను వాయిదా వేశారు.

జనసేన రెండు వర్గాల మధ్య వివాదం

బంటుమిల్లి మండలంలో ఎనిమిది నీటి సంఘాలు ఉన్నాయి. 105 టీసీలు ఉన్నాయి. వాటిలో 14 టీసీ స్థానాలకు ఎన్నికలు మిగతా 8లో..

పోలీసులు పట్టుకున్న వాహనాన్ని ఏదో ఒకలా విడిపించుకొంటారు యజమానులు. చలానా చెల్లించి కొందరు, రాజకీయ నేతలతో సిఫార్సులు చేయించుకొని మరికొందరు తమ వాహనాలను తీసుకెళ్తారు. అయితే ఈ రెండింటికి భిన్నంగా ఉంది మందుబాబుల తీరు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పోలీసులు వాహనాలు పట్టుకుంటే చాలు ఇక మాకు అవసరంలేదులే అన్నట్లు వదిలేసి వెళ్లి పోతున్నారు. కోర్టులకు హాజరై జరిమానాలు చెల్లించాల్సి ఉండడంతో ఏకంగా వాహనాలనే వద్దనుకుంటున్నారు. పోతేపోని అంటూ లైట్‌గా తీసుకుంటున్నారు. దీంతో పోలీసుల వద్ద వాహనాల సంఖ్య రోజురోజుకు పెరిగిపోతోంది.

పోతే పోనీ..!

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వాహనాలను వదిలేస్తున్న నిందితులు

- కోర్టులు, జరిమానాలు తప్పించుకునేందుకు కొత్త ఎత్తులు
- రోజురోజుకు పెరుగుతున్న పట్టుబడిన వాహనాల సంఖ్య



(ఆంధ్రజ్యోతి - విజయవాడ) ట్రాఫిక్ పోలీసులు వారాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నారు. ప్రధాన రహదారులపై పోలీసులు బ్రీత్ ఎనలైజర్లతో కనిపించే సరికి మందుబాబులు పక్క వీధుల్లో నుంచి తప్పించుకుని వెళ్లిపోతున్నారు. ముఖ్యంగా యువకులు రాత్రిపూట బయటకు వచ్చి బారుల్లో పీకల దాకా తాగుతున్నారు. తర్వాత అక్కడి నుంచి ఫుడ్‌కోర్టుకు వచ్చి టిఫిన్లు చేస్తున్నారు. శుక్ర, శనివారాల్లో ట్రాఫిక్ పోలీసులు ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిలోని ప్రధాన రహదారులపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్నారు. పోలీసులకు ఈ పరీక్షల్లో మత్తుతో చిక్కుతున్న వారిలో ఎక్కువ మంది యువకులే ఉంటున్నారు. ఇలా పోలీసులకు పట్టుబడుతున్న యువకులకు డ్రైవింగ్ లైసెన్స్ ఉండడం లేదు. కొద్దిరోజుల క్రితం రమేష్ ఆస్పత్రి జంక్షన్‌కు ముందు జాతీయ రహదారిపై జరిగిన ప్రమాదంలో ఇదే విషయం తేలింది. నలుగురు యువకులు రెండు స్కూటీలపై బయటకు వచ్చి మద్యం తాగారు. తర్వాత ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం వద్ద ఈట్‌స్ట్రీట్‌లో టిఫిన్ చేసి రామవరప్పాడు రింగ్ వైపు వెళ్తుండగా కారు ఢీ కొట్టిన విషయం తెలిసిందే. మద్యం మత్తులో ఉన్న నలుగురు యువకులు స్నేక్ డ్రైవింగ్ చేయడంతోనే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు గుర్తించారు.

వారానికి 50 మందిపైనే..

రాత్రిపూట ఇళ్ల నుంచి బయటకు వచ్చి రహదారులపై తిరగడం యువతకు ఒక ఫ్యాషన్‌గా మారిపోయింది. ప్రధాన రహదారుల మీద పోలీసుల డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు పెరగడంతో వాటికి అనుసంధాన రహదారుల్లో మందుబాబులు జారుకుంటున్నారు. కొంతమంది పోలీసులు ఆపినా బ్రీత్‌ఎనలైజర్‌ను ఊదడానికి సమయం తీసుకుంటున్నారు. ఈలోపున ఎవరో ఒకరితో సిఫార్సు చేయించుకుంటే కేసు నుంచి తప్పించుకోవచ్చని యువకులు భావిస్తున్నారు. దీనికి తగ్గట్టుగానే పోలీసులు వ్యూహాన్ని మార్చారు. ప్రధాన రహదారులతోపాటు అంతర్గత రహదారుల్లోనూ పోలీసులు ఈ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేస్తున్నారు. ఈ పరీక్షల్లో వారానికి 50 నుంచి 60 మంది వరకు పోలీసులకు చిక్కుతున్నారు.

జరిమానాలు పెరగడంతో..

బ్రీత్ ఎనలైజర్‌ను ఊదిన తర్వాత రీడింగ్ 30 మిల్లీగ్రాములకు పైబడి చూపిస్తే ట్రాఫిక్ పోలీసులు కేసు నమోదు చేస్తున్నారు. కొంతమందిలో మత్తు శాతం 90 ఎంజీలుగా ఉంటోంది. బ్రీత్ ఎనలైజర్‌లో రీడింగ్ 30 మిల్లీగ్రాములు దాటగానే పోలీసులు వారి నుంచి వాహనాలు స్వాధీనం చేసుకుంటున్నారు. వాటిని కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద ఉన్న గ్రౌండ్‌లోకి తరలిస్తున్నారు. తర్వాత మత్తుతో చిక్కిన వారిని కౌన్సెలింగ్‌కు పిలుస్తున్నారు. ఒకప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్‌లో చిక్కిన వారికి జరిమానాలు రూ.2వేల నుంచి రూ. 5వేల వరకు ఉండేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఈ కేసులో కోర్టు ముందుకు వెళ్తే రూ.10వేలు జరిమానా చెల్లించాల్సిందే. లైసెన్స్ లేకుండా మద్యం తాగి వాహనాలు నడిపితే దీనికి మరో రూ.5వేలు అదనం. అదే మత్తు శాతం 50 దాటి ఉంటే న్యాయస్థానాలు మందుబాబులకు జైలు శిక్ష విధిస్తున్నాయి. పాత వాహనాలతో పోలీసులకు చిక్కిన మందుబాబులు దాని విలువను జరిమానాతో పోల్చి చూసుకుంటున్నారు. వాహనం ఖరీదు జరిమానా కంటే తక్కువగా ఉంటే ఇక దాన్ని వదిలేస్తున్నారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ వద్ద గ్రౌండ్‌లో డ్రంక్ అండ్ డ్రైవ్‌లో వదిలేసిన వాహనాలు పేరుకుపోతున్నాయి. వాటి నంబర్ల ఆధారంగా చిరునామాను తీస్తే ఆ వాహనాలకు సంబంధించిన వ్యక్తులు అక్కడ ఉండడం లేదు. దీనితో చేసేది లేక పోలీసులు ఆ వాహనాలను గ్రౌండ్‌లోనే వదిలేస్తున్నారు.

మరో మోసం!

- సొంత భూములు, ప్లాట్ల రేట్లు పెంచుకోవడానికి ల్యాంకో పక్కా ప్లాన్
- తన స్థలాల్లోని టవర్లను తొలగించి ప్రైవేట్ వెంచర్లు, రైతుల భూముల్లో ఏర్పాటుకు కుట్ర
- బోరుమంటున్న అప్రూవ్డ్ లే అవుట్ వెంచర్ ప్లాట్ల కొనుగోలుదారులు



అప్రూవ్డ్ లేఅవుట్ వెంచర్ ప్లాట్లలో చేస్తున్న హైటెన్షన్ విద్యుత్ లైన్ల ఏర్పాటు పనులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ/విజయవాడ రూరల్) : మొన్న.. టవర్ల షిఫ్టింగ్ పేరుతో ఎన్'క్యాష్'. నిన్న విద్యుత్ అంతరాయానికి డ్యామేజీ చార్జీల వసూలు ఎత్తుగడ. మరి నేడు తన భూముల్లో టవర్లను తొలగించుకునేందుకు రైతులు, ప్లాట్లదారుల భూముల్లోకి అలైన్‌మెంట్ మార్పు. ఆహా.. ఏం ప్లాన్ వేశారు! విజయవాడ వెస్ట్ బైపాస్ పేరుతో ఎన్ని ప్రయోజనాలను పొందాలో అన్నింటిని అందుకోవడానికి ల్యాంకో సంస్థ ప్రయత్నిస్తోంది. ఈ అడ్డగోలు వ్యవహారాలకు జాతీయ రహదారుల సంస్థ (ఎన్‌హెచ్) ఆర్వో కార్యాలయ అధికారులు సహకరిస్తున్నారన్న విమర్శలు తీవ్రస్థాయిలో వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే.. ల్యాంకో ట్రాన్స్‌మిషన్ టవర్ల ఏర్పాటుకు సంబంధించి నున్న, జక్కంపూడి ప్రాంతాల్లో పూర్వం ల్యాంకో సంస్థ సొంతంగా భూములు కొనుగోలు చేసింది. హైటెన్షన్ అలైన్‌మెంట్ ప్రకారం ఎక్కడెక్కడ టవర్లు ఏర్పాటు చేయాల్సి ఉంటుందో అక్కడ రైతుల నుంచి భూములను కొనుక్కొంది. ఈ భూములను ల్యాంకో పవర్ ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ పేరుతో కొంది. పవర్ ప్రాజెక్ట్ విషయానికి వస్తే ల్యాంకో పవర్ ప్రాజెక్ట్ లిమిటెడ్ కిందకు వస్తుంది. ల్యాంకో పవర్ ప్రాజెక్టు మూత పడిన నేపథ్యంలో అందులోని మూడు యూనిట్లను ఆక్షన్ పిలిచిన సందర్భంలో టవర్లలోని భూముల అంశం ఎక్కడా లేదు. ఎందుకంటే ఈ భూములను చాలా తెలివిగా ల్యాంకో పవర్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిడెట్ పేరుతో కొనుగోలు చేసింది. దీంతో ఈ భూములన్నీ కూడా ల్యాంకో పాత యాజమాన్యం ఆధీనంలోనే ఉన్నాయి. ప్రస్తుతం విజయవాడ పశ్చిమ బైపాస్ వెంబడి నున్న, జక్కంపూడి ప్రాంతంలో ఎకరం రూ.5 కోట్లు ఆ పైన విలువ చేస్తోంది. దీంతో తమ భూములకు విలువ పెంచుకునేందుకు ల్యాంకో యాజమాన్యం తెలివిగా బైపాస్‌కు 105 మీటర్ల దూరంలో అలైన్‌మెంట్‌ను మార్చినట్టుగా తెలుస్తోంది. ల్యాంకో ప్లాంట్ మూత పడక ముందు లేఖ ఇవ్వటం, మూత పడ్డ తర్వాత ల్యాంకో లేఖను ఎన్‌హెచ్ అధికారులు పరిగణనలోకి తీసుకుని పనులు చేపట్టడంతో ఈ రెండు సంస్థల మధ్య ఆర్థిక లావాదేవీలు నడిచాయని రైతులు తీవ్రంగా ఆరోపిస్తున్నారు. దీనికి తోడు ల్యాంకో అలైన్‌మెంట్‌కు ట్రాన్స్‌కో నుంచి ఎలాంటి అనుమతులు లేవన్న ఆరోపణలు ఉన్నాయి. ఇలాంటపుడు ఎన్‌హెచ్ అధికారులు ఎవరి ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారన్నది తీవ్ర విమర్శలకు దారి తీస్తోంది.

అప్రూవ్డ్ లే అవుట్ ప్లాట్ల కొనుగోలుదారుల అవస్థలు

నున్న గ్రామ పంచాయతీ పరిధిలో జరుగుతున్న విద్యుత్ హైటెన్షన్ వైర్ల డైవర్షన్ మిగతా 8లో..



కలశజ్యోతులతో భవానీల ప్రదర్శన

జ్యోతి స్వరూపిణి

- వైభవంగా కలశజ్యోతి ఊరేగింపు
- ప్రత్యేక ఆకర్షణగా కళా ప్రదర్శనలు

వన్‌టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : భవానీ దీక్షలను పురస్కరించుకుని ఏటా నిర్వహించే కలశ జ్యోతి ఉత్సవం విజయవాడలో శనివారం అంగరంగ వైభవంగా సాగింది. సత్యనారాయణపురం బీఆర్‌టీఎస్ రోడ్డు శివరామకృష్ణక్షేత్రం వద్ద ఈ ఉత్సవాన్ని దుర్గగుడి ఈవో రామారావు ప్రారంభించారు. భవానీ దీక్షాదారులు, భక్తులు జ్యోతులను అరచేతిలో పట్టుకుని జైదుర్గా.. జైజై దుర్గా నామస్మరణతో ముందుకు సాగారు. రామకోటి నుంచి గాంధీనగర్, గవర్నర్‌పేట, కంట్రోల్ రూమ్ పై వంతెన మీదుగా సుమారు ఏడు కిలో మీటర్లు ప్రయాణం గల ఈ కలశ జ్యోతి ఊరేగింపులో కళా ప్రదర్శనలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. భవానీ నామం ఎక్కడ వినపడుతుందో అక్కడ క్షామం ఉండదని, జ్యోతి స్వరుపంలో అమ్మని ఆరాధించడం వల్ల సకలసౌభాగ్యాలు కలుగుతాయని దుర్గగుడి ఈవో కేఎస్ రామారావు అన్నారు. ప్రధాన అర్చకుడు శివప్రసాద్ మాట్లాడతూ మార్గశిర పౌర్ణమి రోజున జ్యోతి కలశ ఉత్సవం జరుగుతుందన్నారు. 1980లో జ్యోతి కలశమహోత్సవం 9 మందితో ప్రారంభమైందన్నారు. ఇప్పుడు సుమారు 9 లక్షలకు పైగా అమ్మవారిని దర్శించుకుంటున్నారని వివరించారు.



ఎన్టీఆర్ వేషధారణలో కళాకారుడు



వజ్రోత్సవ వేడుకలకు హాజరైన ప్రముఖులు





జ్యోతి ప్రజ్వలన, తారకరామం పుస్తకావిష్కరణలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు తదితరులు

సూర్యచంద్రులున్నంత వరకూ
తెలుగుజాతి గుండెల్లో ఎన్టీఆర్

» ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ సభలో వక్తలు

పెనమలూరు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): సూర్యచంద్రులు ఉన్నంత వరకూ తెలుగుజాతి గుండెల్లో నందమూరి తారకరామారావు శాశ్వతంగా నిలిచిపోతారని సినీ, రాజకీయ ప్రముఖులు వ్యాఖ్యానించారు. టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య అధ్యక్షతన శనివారం పోరంకి మురళీ రిసార్ట్సులో నిర్వహించిన ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవ వేడుకల్లో పలువురు సినీ, రాజకీయ రంగ ప్రముఖులు మాట్లాడారు. గతంలో పోరంకిలోనే నిర్వహించిన ఎన్టీఆర్ శతజయంతి వేడుకలను స్ఫూర్తిగా తీసుకుని ఎన్టీఆర్ తనయులు బాలకృష్ణ, రామకృష్ణ, మోహనకృష్ణ, ముఖ్యమంత్రి చంద్రబాబుల ప్రోత్సాహంతో ఎన్టీఆర్ సినీ జీవితం 75ఏళ్లు నిండిన సందర్భంగా సినీ వజ్రోత్సవాలను నిర్వహిస్తున్నామని ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ అధ్యక్షుడు టీడీ జనార్దన్ తెలిపారు. ఏడాది పాటు సినీ వజ్రోత్సవాలను చెన్నై, బెంగళూరు, హైదరాబాద్‌తో పాటు మరికొన్ని ప్రాంతాల్లో నిర్వహించి ఎన్టీఆర్ తన సినీ, రాజకీయ జీవితంలో సాధించిన విజయాలను ప్రజలకు ప్రదర్శిస్తామని తెలిపారు. ప్రపంచంలో ఏ నాయకుడికీ జరగని విధంగా శతజయంతి ఉత్సవాలు వందదేశాల్లో వైభవంగా జరగడం విశేషమన్నారు. సినిమాల్లో ఉన్నప్పుడు రాయలసీమలో కరువు తాండవిస్తే రాష్ట్రంలో మిగిలిన ప్రాంతాల్లో నిధులు సమీకరించి ఫండ్ రైజింగ్ చేసిన మొట్టమొదట వ్యక్తి ఎన్టీఆర్ అని పేర్కొన్నారు. దివిసీమ ఉప్పెన, చైనా యుద్ధంలో అన్నార్తులను ఆదుకున్న ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. పౌరాణికాలు, జానపదాలు, సాంఘిక సినిమాలను వ్యాపారకోణంలో కాకుండా సందేశాత్మకంగా తీసి ప్రపంచ మెప్పును పొందారని తెలిపారు. రాజకీయ జీవితంలో ఎన్నో ప్రజోపయోగ పథకాలను ప్రవేశపెట్టి అప్పటి వరకు ఉన్న ఊకదంపుడు రాజకీయాల స్థితిగతులను మార్చిన ఘనత ఎన్టీఆర్‌దేనన్నారు. అప్పటి స్వాతంత్ర్యం వచ్చి 35ఏళ్లయినా పేదవాడికి ఆహార భద్రత లేని రోజుల్లో రెండు రూపాయల కిలో బియ్యం పథకం, పేదలందరికీ పక్కా ఇళ్లు, పింఛన్ పథకాలను ప్రవేశపెట్టి తాను పేదల పక్షపాతినని నిరూపించుకొన్న ఏకైక మహా నాయకుడు ఎన్టీఆర్ అని కొనియాడారు.

పాఠ్యాంశంగా ఎన్టీఆర్ జీవితం

ఎన్టీఆర్ జీవిత విజయాలను పాఠ్యాంశాలుగా ప్రవేశపెడతామని టీడీ జనార్దన్ తెలిపారు. ఎన్టీఆర్ చారిత్రక ప్రసంగాలను తర్వాతి తరాలకు వారసత్వ సంపదగా అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఎన్టీఆర్ వందడుగుల విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్టీఆర్ సినీ జీవితంలో ఇచ్చిన ఇంటర్వ్యూలను కలిపి రచించిన తారకరామం అనే సంకలన పుస్తకాన్ని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు విడుదల చేసి తొలి ప్రతిని ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందించారు. ఎన్టీఆర్ లిటరేచర్ కమిటీ సభ్యులకు చంద్రబాబు, వెంకయ్యనాయుడులు జ్ఞాపికలు అందించారు. జ్యోతి ప్రజ్వలన చేసి ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పనీరాజనం గావించారు. మాజీ పోలీసు ఉన్నతాధికారి ఏబీ వెంకటేశ్వరరావు, మాజీ స్పీకర్ ప్రతిభాభారతి, నన్నపనేని రాజకుమారి, ఎంపీ కేశినేని చిన్ని, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణ, ఎమ్మెల్యేలు బోడె ప్రసాద్, గద్దె రామ్మోహన్, యార్లగడ్డ వెంకట్రావు, వసంత కృష్ణప్రసాద్, వర్ల కుమార్‌రాజా, శ్రీరాం తాతయ్య, కొలికపూడి శ్రీనివాస్, కామినేని శ్రీనివాస్, మాజీ మంత్రులు నెట్టెం రఘురాం, బాబూమోహన్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్..ఓ ఎన్‌సైక్లోపీడియా



ఎన్టీఆర్ పేరు వింటే యావత్ తెలుగు జాతి గుండెలు పులకించిపోతాయి. ఎన్టీఆర్‌ను ఒక ఎన్‌సైక్లోపీడియా. ప్రపంచంలో అత్యంత ప్రాచుర్యం పొందిన ఇరవై భాషల్లో తెలుగు భాషకు 20వస్థానం దక్కడం ఎన్టీఆర్, చంద్రబాబు చలవే.

-ఎన్టీఆర్ తనయుడు రామకృష్ణ

సినీజీవితాన్ని ప్రసాదించినందుకు కృతజ్ఞతలు



మీర్జాపూర్ జమీందార్ కృష్ణవేణి నా తండ్రి ఎన్టీఆర్‌తో మనదేశం సినిమా నిర్మించి నాకు సినీ జీవితాన్ని ప్రసాదించారు. అందుకు కృతజ్ఞతలు.

- ఎన్టీఆర్ తనయుడు మోహనకృష్ణ

కృష్ణంరాజుతో అనుబంధం



ఎన్టీఆర్‌కు, కృష్ణంరాజుకు మంచి అనుబంధం ఉండేది. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా వచ్చారు. రాష్ట్ర ప్రజలు ఇక ఊపిరి పీల్చుకోవచ్చు.

-దివంగత సినీ హీరో కృష్ణంరాజు సతీమణి శ్యామాలాదేవి

ఎన్టీఆర్‌తో నటించడం అదృష్టం



ఎన్టీఆర్‌తో నటించడం నా అదృష్టం. ఎన్టీఆర్‌కు ఎంతో ఇష్టమయిన విజయవాడలో వజ్రోత్సవాలను మొదట నిర్వహించడమంటే ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించినట్టే. టీడీపీలో నేను రాణించడానికి సహకరించిన ఎన్టీఆర్, ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు. చంద్రబాబు మళ్లీ సీఎం అయ్యాక తెలుగువారి మోముల్లో ఆనందం చూస్తున్నా. **- సినీనటి జయప్రద**

ప్రపంచం గర్వించదగ్గ నటుడు



ఎన్టీఆర్ ప్రపంచం గర్వించదగ్గ గొప్ప నటుడు. ఒక మంచి ఫిల్మ్ మేకర్. సినిమా మేకింగ్‌లో ఎవరికీ లేని క్లారిటీ ఆయనకు ఉండేది.

- సురేష్ ప్రొడక్షన్స్ అధినేత దగ్గుబాటి సురేష్‌బాబు

కల్మషం లేని మనస్తత్వం



ఎన్టీఆర్‌ది కల్మషం లేని మనస్తత్వం. అది బాలకృష్ణకు వచ్చింది. టీడీపీ కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ప్రజలు స్వర్ణయుగాన్ని చూస్తారు. ప్రస్తుత రోజుల్లో తల్లిదండ్రులు ఎన్టీఆర్ సినిమాలను తమ పిల్లలకు చూపించి బంధాలను బాంధవ్యాలను నేర్పించాలి. ఎన్టీఆర్‌కు భారతరత్న అవార్డు వస్తుందని నమ్మకముంది. **- నటి ప్రభ**

క్రమశిక్షణకు మారుపేరు



క్రమశిక్షణకు ఎన్టీఆర్ మారుపేరు. ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో ఉన్న క్రమశిక్షణ ఎన్టీఆర్ నేర్పిందే.

- నిర్మాత ఆదిశేషగిరిరావు

ఫిల్మ్‌ఇండస్ట్రీ తరలిరావడానికి కృషి చేశారు



చెన్నై నుంచి హైదరాబాద్‌కు ఫిల్మ్ ఇండస్ట్రీ రావడంలో ఎన్టీఆర్, చంద్రబాబుల కృషి ఎంతో ఉంది. ఆనాడు ఎన్టీఆర్ హయాంలో ఏర్పాటు చేసిన ఫిల్మ్ ఛాంబర్‌లో ప్రస్తుతం 5600మంది సభ్యులున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫిల్మ్ ఇండస్ట్రీ అభివృద్ధి చెందాలంటే వైజాగ్, విజయవాడ, తిరుపతి లాంటి నగరాల్లో ఫిల్మ్ ఇనిస్టిట్యూట్స్ ఏర్పాటు చేయాలి.

-నిర్మాత కేఎస్ రామారావు



ర్యాలీని ప్రారంభిస్తున్న ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

ఇంధన పొదుపు సామాజిక బాధ్యత

» ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ

కృష్ణలంక, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ఇంధన పొదుపు చర్యలు పాటించాలని, భావితరాలకు భరోసా కల్పించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. రాష్ట్ర ఇంధనశాఖ-ఇంధన పరిరక్షణ మిషన్(ఎస్ఈసీఎం), జిల్లా విద్యుత్ శాఖ అధ్వర్యంలో శనివారం జాతీయ ఇంధన పరిరక్షణ వారోత్సవాల ప్రత్యేక ర్యాలీని నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం వద్ద కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇంధన పొదుపుపై అవగాహన కల్పించేందుకు పోస్టర్లు, కరపత్రాలను ఆవిష్కరించారు. ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలని, పథకం అమలులో జిల్లాను నంబరు 1గా నిలపాలని సూచించారు. సొంత ఇల్లు, విద్యుత్ కనెక్షన్ ఉన్నవారు డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.పీఎంసూర్యఘర్.జీవోవీ.ఇన్ ద్వారా సులభంగా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. ఏపీసీపీడీసీఎల్ సీజీఎం(ఓ అండ్ ఎం) సాంబశివరావు, ఎనర్జీ ఆడిట్ జీఎం విజయకృష్ణ, సూపరింటెండింగ్ ఇంజినీర్ ఎ.మురళీ మోహన్, డీఆర్డీయే పీడీ కె.శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్తలుగా ఎదగండి

» ఎస్‌హెచ్‌జీ జిల్లా సమావేశంలో మహిళలకు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ పిలుపు

గొల్లపూడి: స్వయం సహాయక సంఘాల్లోని(ఎస్‌హెచ్‌జీలు) ప్రతి మహిళా మంచి పారిశ్రామికవేత్తగా ఎదగాలని తనతో పాటు మరో పది మందికి ఉపాధి కల్పించే స్థాయికి చేరుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. గొల్లపూడిలోని డీఆర్డీయే కార్యాలయంలో శనివారం నిర్వహించిన స్వయం సహాయ సంఘాల జిల్లా సమాఖ్య సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. పీఎం సూర్యఘర్ పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా ఆర్థిక సాధికారత లక్ష్యంగా అమలు చేస్తున్న పథకాలను, కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో 26,200 స్వయం సహాయక సంఘాల సభ్యులు సేవ్ ఎనర్జీ..సేవ్ మనీ స్ఫూర్తితో పీఎం సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజనను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈపథకం కింద కేంద్ర ప్రభుత్వం రాయితీ ఇస్తుందని, బ్యాంకు రుణం పొందవచ్చని చెప్పారు. ఇంటి పైకప్పుపై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకోవచ్చని చెప్పారు. డీఆర్డీయే పీడీ కె.శ్రీనివాసరావు, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కల్పన పాల్గొన్నారు.

మాతా, శిశుమరణాలు గణనీయంగా తగ్గించాలి

» వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

» వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో కలెక్టర్ లక్ష్మీశ

కృష్ణలంక, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): 'ఎన్టీఆర్ జిల్లాలో మాతా, శిశు మరణాలను గణనీయంగా తగ్గించాలి. అందుకోసం ప్రత్యేక కార్యాచరణను అమలు చేయాలి. మహిళలు గర్భం దాల్చిన నాటి నుంచి అవసరమైన అన్ని వైద్యపరీక్షలు చేయించుకునేలా, పోషకాహారం తీసుకునేలా, వైద్యసేవలు పొందేలా ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ సిబ్బంది, వైద్యులు బృందంగా పనిచేయాలి. వైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు.' అని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందిని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశ హెచ్చరించారు. శనివారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలోని సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య శాఖ జిల్లా, క్షేత్రస్థాయి అధికారులు, సిబ్బందితో మాతా శిశుమరణాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అక్టోబరులో నమోదైన ఒక మాతృ, రెండు శిశు మరణాల నివేదికలను పరిశీలించి, కారణాలను విశ్లేషించారు. గ్రామస్థాయి సిబ్బంది గర్భిణుల ఇళ్లను సందర్శించి రక్తహీనత సమస్య ఏర్పడకుండా పౌష్టికాహారం, మందులు తీసుకునేలా చూడాలన్నారు. రిజిస్ట్రేషన్ దగ్గరి నుంచి గర్భిణుల ఆరోగ్య వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేయాలని, ముప్పు అధికంగా(హైరిస్క్) ఉన్న వారి పట్ల వైద్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అనుభవమున్న వైద్య నిపుణులతో కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించాలని, ప్రభుత్వ లేదా ప్రైవేటు ఆస్పత్రుల వైద్యసేవల్లో నిర్లక్ష్యం రుజువైతే క్రిమినల్ కేసులు పెట్టేందుకూ వెనుకాడేది లేదని స్పష్టంచేశారు. ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎస్‌డీజీ), స్వర్ణాంధ్ర 2047 సాకారానికి చేసే కృషిలో భాగంగా జిల్లాలో ప్రసూతి మరణాల రేటు(ఎంఎంఆర్)ను 15 కంటే తక్కువకు చేర్చేలా కృషి చేయాలని సూచించారు. డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం.సుహాసిని, డీసీహెచ్ఎస్ డాక్టర్ బీసీకే నాయక్, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి, డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ఐ.ఇందుమతి, లైజనింగ్ అధికారి డాక్టర్ ఎస్.పద్మావతి, డీపీహెచ్ఎన్‌వో డాక్టర్ లిడియా, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

డోకిపర్రు వేంకటేశ్వరస్వామికి
సీఎం పట్టువస్త్రాల సమర్పణ

గుడ్లవల్లేరు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): డోకిపర్రు భూ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ సాలకట్ల బ్రహ్మోత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు శనివారం స్వామిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేశారు. బేడీ ఆంజనేయస్వామి ఆలయం నుంచి స్వామికి చంద్రబాబు పట్టువస్త్రాలను తీసుకురాగా వేదపండితులు ఆయనకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ ప్రదక్షిణ చేసి స్వామిని దర్శించుకుని సీఎం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ధర్మకర్తలు కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులను సీఎం అభినందించారు. అనంతరం ముఖ్యమంత్రికి ఆలయ వేద పండితులతో వేద ఆశీర్వచనాలు పలికారు. కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు ఆయనకు వేంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని, స్వామి లడ్డూ ప్రసాదాన్ని బహూకరించారు. తర్వాత ఆలయం నుంచి బయటికి వచ్చిన సీఎం..నిర్వాహకుల గెస్ట్‌హౌస్‌ను సందర్శించేందుకు వెళ్లారు. గెస్ట్‌హౌస్‌లోని సమావేశ మందిరం, మినీ థియేటర్, భోజన శాల, ముఖ్యమైన గదులను కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు ముఖ్యమంత్రికి చూపించారు. అనంతరం మీడియాతో చంద్రబాబు మాట్లాడారు. గెస్ట్‌హౌస్ నుంచి బయటికి వచ్చి అభిమానులకు అభివాదం చేస్తూ హెలికాప్టర్‌లో తిరిగి వెళ్లిపోయారు.

సీఎంకు ఘన స్వాగతం

డోకిపర్రులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌లో చాపర్ నుంచి దిగిన ముఖ్యమంత్రికి ఆలయ ధర్మకర్తలు వీవీ కృష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు, ఎమ్మెల్యే వెనిగండ్ల రాము, ఎమ్మెల్యేలు వర్ల కుమార్‌రాజా, కాగిత కృష్ణప్రసాద్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ రావి వెంకటేశ్వరరావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని పూర్ణవీరయ్య, గుడివాడ మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, టీడీపీ గుడ్లవల్లేరు మండల అధ్యక్షుడు కొసరాజు బాపయ్యచౌదరి స్థానిక టీడీపీ నాయకులు ఘనస్వాగతం పలికారు.



ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు స్వాగతం పలుకుతున్న ఎమ్మెల్యేలు వెనిగండ్ల రాము, వర్ల కుమార్‌రాజా

శిలాఫలకంతో సరిపెట్టారు!

» మూడేళ్లయినా మొదలవ్వని విత్తనశుద్ధి కర్మాగారం నిర్మాణ పనులు.. ప్లాంట్ నిర్మించాలని కోరుతున్న రైతులు

(ఆంధ్రజ్యోతి-తిరువూరు): తిరువూరు నియోజకవర్గ రైతులతో పాటు మరో 7 నియోజకవర్గాల పరిధిలోని రైతులకు మేలురకం విత్తనాలు అందించేందుకు 2021 జూన్ 23న మండలంలోని లక్ష్మీపురం విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఎస్ఎంఎస్పీ అండ్ ఎన్ఎఫ్ఎస్ఎం పథకం(సబ్ మిషన్ సీడ్ ప్లాంట్ మెటీరియల్, నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ మిషన్)నిధులు రూ.47.37 లక్షలతో విత్తనశుద్ధి, విత్తన తయారీ కర్మాగారాన్ని నిర్మించేందుకు అప్పటి ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. రైతులకు మేలురకం విత్తనాలు అందించడంతో పాటు, విత్తనాలు తయారుచేసేందుకు రైతుల నుంచి పంటను కొనుగోలు చేస్తామని అప్పట్లో అధికారులు ప్రకటించారు. సాగుప్రారంభంలో విత్తనాల కోసం పరుగులు పెట్టే అవసరం ఉండదని, మేలురకం విత్తనాలు దొరుకుతాయని ఈ ప్రాంత రైతులూ ఎంతో ఆశపడ్డారు. కానీ, శిలాఫలకం ఆవిష్కరించి మూడేళ్లవుతున్నా కర్మాగారం కోసం కేటాయించిన స్థలంలో ఎటువంటి పనులు ప్రారంభించలేదు. ఈ ప్రాంతంలో నిర్మించిన గ్రామ సచివాలయం, ఆర్బీకే భవనాలు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి. కర్మాగారం శిలాఫలకం మాత్రం ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న భవనాలకు దిష్టిబొమ్మలా ఉంది. కర్మాగారం పనులు ప్రారంభించేలా పాలకులు చూడాలని రైతాంగం కోరుతోంది. విత్తనశుద్ధి కర్మాగారం పనులపై స్థానిక వ్యవసాయశాఖాధికారులను పలువురు రైతులు సంప్రదించగా, ఇది సీడ్ కార్పొరేషన్ పరిధిలోనిదని, సమస్యను ఆ సంస్థ దృష్టికి తీసుకెళ్తామని చెబుతున్నారు.



విత్తనశుద్ధి కర్మాగారం నిర్మాణం కోసం మూడేళ్ల క్రితం లక్ష్మీపురంలో ఆవిష్కరించిన శిలాఫలకం

విద్యారంగ ప్రయోజనాల కోసం పనిచేస్తాం

» ఎమ్మెల్సీలు బి.గోపీమూర్తి, ఐ.వెంకటేశ్వరరావు

గవర్నర్‌పేట, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): విద్యారంగ, ఉపాధ్యాయ, ఉద్యోగుల ప్రయోజనాలే ప్రధాన ఎజెండాగా శాసనమండలిలో పనిచేస్తామని ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఐ.వెంకటేశ్వరరావు, టీచర్స్ ఎమ్మెల్సీ బి.గోపీమూర్తి స్పష్టం చేశారు. శనివారం ఎంజీ రోడ్డులోని యూటీఎఫ్ కార్యాలయంలో జిల్లా కార్యదర్శి సుందరయ్య అధ్యక్షతన యూటీఎఫ్ ఎన్టీఆర్ జిల్లా కార్యవర్గ సమావేశంలో వారు మాట్లాడారు. 14 ఏళ్లుగా పీడీఎఫ్ ఎమ్మెల్సీలు ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రయోజనాలు సాధించేందుకు అనేక పోరాటాలు చేశారని ఎమ్మెల్సీ వెంకటేశ్వరరావు తెలిపారు. ఉద్యోగ, ఉపాధ్యాయ ప్రయోజనాలు కాపాడేందుకు కేఎస్ లక్ష్మణరావును మరోసారి ఎన్నుకోవాలన్నారు. మెరుగైన ఫిట్మెంట్ ఇప్పించడంలో పీడీఎఫ్ ఎమ్మెల్సీలు చేసిన కృషిని ఇటీవల ఉభయగోదావరి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీగా విజయం సాధించిన గోపీమూర్తి వివరించారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ గోపీమూర్తి

నందిగామ, పెందుర్రులో..
నీటి సంఘాల ఎన్నికలు వాయిదా

» నందిగామ పోటీకి దిగిన టీడీపీలోని రెండు వర్గాలు

» వీఆర్వో చేతిలోని పత్రాలు లాక్కునేందుకు ఓడిపోయిన అభ్యర్థి పామర్తి వెంకటేశ్వరరావు యత్నం

» స్టీలు స్కేలు కోసుకుపోయి వీఆర్వో చేతికి గాయం

» వేలికి గాయమవడంతో స్పృహకోల్పోయిన 'పామర్తి'

» ఎన్నిక వాయిదా వేసిన అధికారులు

పెడన, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): నీటి సంఘాలకు సంబంధించి మండలంలోని 10 పోలింగ్ కేంద్రాల్లో శనివారం ప్రాదేశిక నియోజకవర్గాలు(టీసీ) ఎన్నికలు నిర్వహించారు. 120 టీసీలకు 108 టీసీలు ఏకగ్రీవమయ్యాయి. 12 టీసీల ఎన్నికలు వాయిదాపడ్డాయి. నందిగామ జడ్పీ హైస్కూల్‌లో 12 టీసీలకు నిర్వహించిన ఎన్నికల్లో టీడీపీలోని రెండు వర్గాలు పోటీ పడ్డాయి. సర్పంచ్ బొడ్డు చినబాబు, టీడీపీ మండల అధ్యక్షుడు శలపాటి ప్రసాద్‌లు వారి వర్గం అభ్యర్థులను పోటీ పెట్టారు. దీంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. టీడీపీ నాయకుడు అర్జా వెంకటనగేష్, శీరం ప్రసాద్ రాజీకి ప్రయత్నించినా ఫలించలేదు. ఎన్నికలు అనివార్యమయ్యాయి. ఎన్నికల అధికారి, తహసీల్దార్ ఎన్నికలు నిర్వహించారు. చినబాబు వర్గానికి 10 ఓట్లు రాగా, శలపాటి ప్రసాద్ వర్గానికి 2 ఓట్లు వచ్చాయి. శలపాటి ప్రసాద్ వర్గానికి చెందిన ఓడిపోయిన పామర్తి వెంకటేశ్వరరావు సబ్‌డివిజన్ 3వ నెంబరు టీసీ ఎన్నికల అధికారి, వీఆర్వో మధు చేతిలో ఉన్న పత్రాలను లాక్కునే ప్రయత్నం చేశారు. ఈ ప్రయత్నంలో స్టీల్ స్కేలు కోసుకుపోయి వీఆర్వో మధు ఎడమచేతికి గాయమై రక్తం వచ్చింది. వెంకటేశ్వరరావు ఎడమ చేతివేలికి గాయమైంది. అనంతరం వెంకటేశ్వరరావు స్పృహ తప్పి కిందపడిపోయారు. వీరిద్దరిని ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనతో నందిగామలోని 12 టీసీల ఎన్నికలు వాయిదా వేస్తున్నట్లు ఎన్నికల అధికారి అనిల్‌కుమార్ ప్రకటించారు.



తన చేతికి గాయాన్ని చూపిస్తున్న వీఆర్వో మధు



స్పృహతప్పి కిందపడిపోయిన పామర్తి వెంకటేశ్వరరావు

పెందుర్రులో నామినేషన్‌పత్రాల చించివేత

బంటుమిల్లి: పెందుర్రులో నామినేషన్ పత్రాలను గుర్తు తెలియని వ్యక్తులు చించివేయడం, ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో నీటి సంఘం ఎన్నికలను అధికారులు వాయిదా వేశారు. శనివారం పెందుర్రు హైస్కూల్లో 128వ నీటి సంఘం ఎన్నికల సందర్భంగా పోటీచేసిన ఇరువర్గాల మధ్య వివాదం నెలకొంది. ఓటర్లను రానివ్వకుండా అడ్డుకుంటున్నారని, కొంతమందిని కిడ్నాప్ చేశారని, రాజ్యాంగ బద్ధంగా న్యాయంగా ఎన్నికలు జరిపించాలంటూ, ఎన్నికలను వాయిదా వేయాలంటూ కొందరు డిమాండ్ చేశారు. నామినేషన్ ప్రక్రియ జరుగుతుండగానే 11, 12 సెగ్మెంట్లలో గుర్తుతెలియని వ్యక్తి నామినేషన్ పత్రాలు చింపివేశారు. దీంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సీఐ నాగేంద్రప్రసాద్ పర్యవేక్షణలో బంటుమిల్లి ఎస్సై గణేష్‌కుమార్, కృత్తివెన్ను ఎస్సై పైడిబాబు ఇరువర్గాలకు సర్దిచెప్పి వివాదాన్ని సర్దుమణిచేయడంలో సఫలీకృతులయ్యారు. అనంతరం ఎన్నికల అధికారి దుర్గాప్రసాదరావు, ఉన్నతాధికారులతో మాట్లాడి ఎన్నికలను వాయిదా వేసినట్లు ప్రకటించారు. దీంతో మరో వర్గం ఎందుకు వాయిదా వేస్తున్నారో చెప్పాలని అధికారులపై ఒత్తిడి తెచ్చారు. నామినేషన్‌పత్రాలు చింపిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కిడ్నాపైన రైతులను గుర్తించాలని కోరారు. రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తే విచారణ చేసి, చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.



పెందుర్రు నీటి సంఘం ఎన్నికలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటిస్తున్న అధికారులు



బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	112, 120, 131
చికెన్ విత్ స్కిన్	210
చికెన్ స్కిన్‌లెస్	220

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.630

లోక్ అదాలత్‌లో 281 కేసులు పరిష్కారం

గన్నవరం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): పెండింగ్ కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ దోహదపడుతుందని సబ్‌కోర్టు జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ ఛైర్మన్ కె.జయలక్ష్మీ అన్నారు. స్థానిక కోర్టులో జాతీయ లోక్ అదాలత్ శనివారం జరిగింది. అనంతరం కక్షిదారులను విచారించి 281 కేసులు కొట్టివేశారు. సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టు, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టులోని సివిల్, క్రిమినల్, పీఎల్‌సి కేసులను పరిష్కరించి రూ. 1,05,7,600 కోట్లు రికవరి చేసినట్లు తెలిపారు. ఫైన్ అమౌంట్ 87,600 వేలు వచ్చిందన్నారు.



కేసులు విచారిస్తున్న న్యాయాధికారి కె.జయలక్ష్మీ



కొత్తూరు తాడేపల్లిలో..



హనుమాన్‌జంక్షన్‌రూరల్‌లో..



ఉయ్యూరులో..



కంకిపాడులో..

నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతం

● అత్యధికం ఏకగ్రీవం .. ఎన్నికైన అభ్యర్థులకు పలువురి అభినందనలు

విజయవాడ రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : విజయవాడ రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం జరిగిన నీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఎన్నికల ప్రక్రియలో టీడీపీ నేతలు ఘన విజయం సాధించారు. కొత్తూరు తాడేపల్లి గ్రామంలో కొత్తూరు చెరువు నీటి సంఘం ఎన్నికల్లో ఆరుగురు టీడీపీ అభ్యర్థులు పోటీ చేసి గెలుపొందారు. వారిలో అధ్యక్షుడిగా మునగంటి కృష్ణ, ఉపాధ్యక్షురాలిగా చల్లా సామ్రాజ్యంలు ఎన్నికయ్యారు. కుందారవారి కండ్రిక గ్రామంలో గ్రామ చెరువు ఎన్నికల్లో . అధ్యక్షుడిగా మురారి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా కందుల రామ చంద్రరావులు ఎన్నికయ్యారు. బూరుగుల చెరువు నీటి సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ములగుళ్ల వెంకటసుబ్బా రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొత్తూరు రమేష్ ఎన్నికయ్యారు. అలాగే నున్న గ్రామంలోని జంగం వాని చెరువు నీటి సంఘం ఎన్నికల్లో టీడీపీ, వైసీపీ అభ్యర్థులకు సామానమైన మద్దతు లభించింది. దీంతో ఎన్నికల అధికారులు టాస్ వేయగా వైసీపీ అభ్యర్థి కొరప్రోలు కృష్ణారెడ్డి టాస్ గెలుపొంది అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. టీడీపీ నేత ఢిల్లీ కొటేశ్వరరావు ఉపాధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. నున్న గ్రామంలోని నాగార్జున కెనాల్ నీటి సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా పామర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా యార్కారెడ్డి బెనర్జీరెడ్డి ఎన్నికయ్యారు.

కొత్తూరు తాడేపల్లి గ్రామంలో జరిగిన నీటి సంఘం ఎన్నికల్లో ఓటు వినియోగించుకోవడానికి వచ్చిన టీడీపీ అభిమాని రామారావు గుండెపోటుతో ప్రాణాలు విడిచారు. మైలవరం నియోజకవర్గం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, పార్టీ నేతలు, కార్యకర్తలు రామారావు నివాసానికి వెళ్లి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : నాగార్జునసాగర్ డబ్ల్యుఎ 104 కొయ్యూరుకు 12 టీసీలు ఉండగా 6 ఏలూరు జిల్లా పల్లెర్లమూడిలోను, మరో 6 కృష్ణాజిల్లా కొయ్యూరు, మడిచర్ల, బొమ్ములూరులో ఉన్నాయి. ఎన్నికల పర్యవేక్షకులు పుట్టా సురేష్, కొల్లి వీరవెంకట సత్యన్నారాయణ, తదితరులు పల్లెర్లమూడి నాయకులతో మాట్లాడినా సమన్వయం కుదరకపోవడంతో ఎవరికి వారే భీష్మించుకున్నారు. అధ్యక్ష ఎన్నికల్లో కోరం లేని కారణంగా ఎన్నిక వాయిదా వేస్తున్నట్లు ప్రకటించిన పల్లెర్లమూడి ఎన్నికల అధికారి సాయంత్రం 4గంటలకు వెళ్లిపోయారు. కొయ్యూరులో ఎన్నికల అధికారి ఎన్నికైన వారితో మాట్లాడి సాయంత్రం 6గంటలకు బాపులపాడు తహసీల్దార్ నాగభూషణంకు నివేదిక సమర్పించారు.

హనుమాన్‌జంక్షన్: నాగార్జునసాగర్ ఎడమ కాలువ బాపులపాడు మేజర్‌లోని రంగన్నగూడెం సాగు నీటి వినియోగదారుల సంఘం నెం.79కి ఆళ్ల గోపాకృష్ణ 4వసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షుడుగా సింగన్నగూడేనికి చెందిన బత్తుల సాంబశివరావు ఎన్నికయ్యారు. కాకులపాడు ఛానల్ నీటి సంఘానికి నల్లిబోయిన గోపాలకృష్ణ, అట్లూరి సత్యన్నారయణ స్వామి ఎన్నికయ్యారు. టీడీపీ మండల అధ్యక్షుడు దయాల రాజేశ్వరరావు, యూనిట్ ఇంచార్జి చలసాని శ్రీనివాస్ తదితరులు ఎన్నికలను పర్యవేక్షించారు. వీరవల్లి నీటి సంఘ అధ్యక్షుడిగా తిప్పనగుంట గ్రామానికి చెందిన కొమ్మారెడ్డి రాజేష్, అంపాపురం నీటి సంఘ అధ్యక్షుడిగా అల్లంశెట్టి శ్రీమన్నారాయణ, ఉపాధ్యక్షుడిగా దండుబోయిన శివనాగరాజు, మడిచర్ల నీటి సంఘానికి అధ్యక్షుడిగా దేవినేని సత్యన్నారాయణ, ఉపాధ్యక్షుడిగా తెనాలి నవీన్ ఎన్నికయ్యారు.

గన్నవరం: . మండలంలో 168 ప్రాదేశిక నియోజకవర్గాలకు నోటిఫికేషన్ ఇవ్వగా 156 చోట్ల మాత్రమే నామినేషన్‌లు వేసినట్టు తహసీల్దారు కేవీ శివయ్య తెలిపారు. మిగిలిన 12 చోట్ల అభ్యర్థులు పోటీకి ఎవరు రాలేదని చెప్పారు. 21 సాగునీటి సంఘాలకు 21 మంది అధ్యక్షులను ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కేసరపల్లిలో జాస్తి విజయభూషణ్‌కుమార్(బుజ్జి) అధ్యక్షుడిగా, పల్లి ధర్మానందనరావు ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవం గా ఎన్నియ్యారని ఎన్నికల అధికారి, ఉంగుటూరు ఎంపీడీవో ఇ.సత్యకుమార్ తెలిపారు. సూరంపల్లి తుమ్మల చెరువు అధ్యక్షుడిగా కొండలరావు, ఉపాధ్యక్షుడిగా వా సు, చెరువు అధ్యక్షుడిగా కాటూరి దానియేలు, ఉపాధ్యక్షులుగా తుల్లిమిల్లి తిరుపతి వెంకయ్య, ఎన్ఎస్‌పీ అధ్యక్షుడు తులప్రోలు కృష్ణార్జునరావు, ఉపాధ్యక్షుడు కాపా అరవింద్, చిక్కవరం బ్రహ్మయ్యలింగయ్య చెరువు అధ్యక్షుడిగా చిట్టినేని వెంకట శివరామ కృష్ణ, ఉపాధ్యక్షులుగా నువ్వుల నాగేశ్వరరావు, ఒడ్డు చెరువు పాండు రంగారావు, ఉపాధ్యక్షులుగా కొణతం మోహనరావులు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఎంపీడీవో టి.స్వర్ణలత ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

కంకిపాడు : కంకిపాడు మండల పరిధిలో ఉప్పలూరు (29) సంఘానికి అధ్యక్షుడుగా కనగాల సుబ్బారావు, ఉపాధ్యక్షుడుగా ఉడతా రామారావు, వేల్పూరు ((29ఎ) సంఘానికి అధ్యక్షుడుగా పామర్తి లవకుమార్, ఉపాధ్యక్షుడుగా కన్నా రామారావు, తెన్నేరు (30) సంఘానికి అధ్యక్షుడుగా యార్లగడ్డ రాజారావు, ఉపాధ్యక్షుడుగా కొండేటి శ్రీనివాసరావు, కోలవెన్ను (33) సంఘానికి అధ్యక్షుడుగా తుమ్మల జగదీష్, ఉపాధ్యక్షుడుగా ఎన్. కోటేశ్వరరావు, గొడవర్రు (137) సంఘానికి అధ్యక్షుడుగా యలమంచిలి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడుగా దాడి శ్రీనివాసరావు, ఈడుపుగల్లు (139) సంఘానికి అధ్యక్షుడుగా దేవినేని రత్నభూషణ్, ఉపాధ్యక్షుడుగా పిడికిటి సురేష్, ఎన్నికయ్యారు. కోలవెన్ను (140) సంఘానికి అధ్యక్షుడుగా పెరవలి సుబ్బారావు, ఉపాధ్యక్షుడుగా ఆరేపల్లి వెంకటేశ్వరరావు, కుందేరు (141) సంఘానికి అధ్యక్షుడుగా కలకోట సుబ్బారావు, ఉపాధ్యక్షుడుగా బీమవరపు స్వామి రెడ్డి, పెనమలూరు మండలం వణుకూరు (136) సంఘానికి అధ్యక్షుడుగా కొల్లి కృష్ణారావు, ఉపాధ్యక్షుడుగా మరీదు రామచంద్రరావులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

ఉయ్యూరు: ఉయ్యూరు నీటివినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా గండిగుంటకు చెందిన నాదెళ్ల యుగంధర్‌ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా గరికపర్రుకు చెందిన కాసరనేని వెంకటేశ్వరరావు (వాసు) ఎన్నికయ్యారు. ముదునూరు సంఘ అధ్యక్షుడుగా కలపాలప జీప్రకాశ్, ఉపాధ్యక్షుడుగా నీలపాల రాధాకృష్ణ ,కలవపాముల సంఘానికి అధ్యక్షుడుగా వెల్లంకి రామమోహన రావు, ఉపాధ్యక్షుడుగా కామాక్ష సత్యనారాయణ, సాయిపురం సంఘానికి ముదునూరుకు చెందిన తుమ్మల సురేశ్, ఉపాధ్యక్షుడుగా సాయిపురానికి చెందిన గోరిపర్తి నాగేశ్వరరావు , పెదఓగిరాల సంఘానికి అధ్యక్షుడుగా గుంటక నాగిరెడ్డి, ఉపాధ్యక్షుడుగా బొడ్డపాడుకు చెందిన గుర్రాల సర్వేశ్వరరావు, కుందేరురు సంఘానికి అధ్యక్షుడుగా సాంబశివరావు, ఉపాధ్యక్షుడు రామిశెట్టి వెంకట నరసింహారావు ఎన్నికైనట్టు తహసీల్దార్ సురేశ్ కుమార్ తెలిపారు. ఉంగుటూరు: మండలంలో 7సాగు నీటి వినియోగదారుల సంఘాల (డబ్ల్యుయుఏ)అధ్యక్ష పదవుల్లో 6టీడీపీ అభ్యర్థులు 1జనసేన అభ్యర్థి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

మండలంలో కృష్ణా ఈస్టరన్ కెనాల్ కింద 6మేజర్ నీటిసంఘాలు(ఉంగుటూరు, తేలప్రోలు, ఆత్కూరు, కొయ్యగూరపాడు, వేంపాడు, మానికొండ) పేటచెరువు కింద 1మైనర్ నీటిసంఘం (పేటట్యాంక్ ఆత్కూరు)తో కలిపి మొత్తం 7 నీటి వినియోగదారుల సంఘా(వాటర్ యూజర్ అసోసియేషన్స్)లున్నాయి. మేజర్ సంఘాల పరిధిలో 72 టీసీ(ప్రాదేశిక నియోజకవర్గాలు)లు, మైనర్ సంఘం కింద 6టీసీల ఎన్నికలకు నోటిఫికేషన్ ఇవ్వగా మేజర్ టీసీలో 68మంది, మైనర్ టీసీలో 6మంది ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాగా మేజర్ టీసీలోని వేంపాడు సాగునీటిసంఘంలో 4టీసీలకు అభ్యర్థులెవరూ నామినేషన్ దాఖలుచేయకపోవడంతో సదరు టీసీలను ఖాళీగా చూపించి జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు తహసీల్దార్ విమలకుమారి తెలిపారు.

ఉంగుటూరు : ఉంగుటూరు సాగునీటిసంఘం అధ్యక్షుడుగా దాసరి శ్రీకృష్ణ, ఉపాధ్యక్షుడుగా కాట్నేని మోహనరావుకొయ్యగూరపాడు నీటిసంఘం అధ్యక్ష. ఉపాధ్యక్షులుగా తోట సాంబశివరావు, కర్రే ప్రేమ్‌కుమార్‌తేలప్రోలు నీటిసంఘం అధ్యక్ష. ఉపాధ్యక్షులుగా శనగల రాజశేఖర్‌రెడ్డి, మాగంటి దుర్గామల్లేశ్వరిఆత్కూరు పేట ట్యాంక్(మైనర్)నీటిసంఘం అధ్యక్ష. ఉపాధ్యక్షులుగా నిమ్మకూరి అబ్రహం, మూల్పూరి రామ్మోహన్‌మానికొండ నీటిసంఘం అధ్యక్ష. ఉపాధ్యక్షులుగా తుమ్మల జగదీష్, గొరిపర్తి శ్రీనివాసరావు, వేంపాడు నీటిసంఘం అధ్యక్ష. ఉపాధ్యక్షులుగా పిరాటి సాంబశివరావు(జనసేన)నాగనబోయిన శ్రీనివాసరావుఆత్కూరు నీటిసంఘం అధ్యక్ష. ఉపాధ్యక్షులుగా అట్లూరి రామ్‌ప్రసాద్, నవులూరి శివప్రసాద్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారులుగా తహసీల్దార్ జె.విమలకుమారి(తేలప్రోలు)మండలపరిషత్ ఏవో జేవీఎస్ఆర్‌కే ప్రసాద్(ఉంగుటూరు),డిప్యూటీ తహసీల్దార్ యు.కిషోర్‌బాబు(మానికొండ),ఎంఈవో జె.సాంబశివరావు(ఇందుపల్లి),ఈవోపీఆర్డీ వి.దిలీప్‌కుమార్(ఆత్కూరు),ఇరిగేషన్ ఏఈ తనూజ(ఆత్కూరు పేటచెరువు)పంచాయతీరాజ్ ఏఈ జి.శ్రీనివాసు(కొయ్యగూరపాడు)వ్యవహరించారు.

ఉద్యోగ, ఉపాధి కల్పించడమే లక్ష్యం: యార్లగడ్డ



నియామక పత్రాన్ని అందజేస్తున్న యార్లగడ్డ

ప్రసాదంపాడు, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి) :రాష్ట్ర యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని, నిరుద్యోగులు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దడయే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని,గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. శనివారం ఎనికేపాడులోని టీడీపీ కార్యాలయంలో మెగా జాబ్ మేళాను ఎమ్మెల్యే యార్లగడ్డ జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈమెగా జాబ్ మేళాలో 3125 మంది హాజరుకాగా వీరిలో 1535 మందికి వివిధ కంపెనీల్లో ఎంపికయ్యారు. ఉద్యోగ మేళాకు యువత నుంచి విశేష స్పందన కనిపించిని వెల్లడించారు. జాబ్ మేళాలో పాల్గొన్న 53 కంపెనీలకు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అనంతరం మెగా జాబ్ మేళాలో ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులకు యార్లగడ్డ వెంకట్రావు నియామక పత్రాలను అందజేశారు. మండల పార్టీ అధ్యక్షుడు గొడ్డళ్ల చిన్న రామారావు, టీడీపీ నాయకులు సర్నాల బాలాజీ, గూడవల్లి నరసింహారావు, బొప్పన హరికృష్ణ, కోనేరు సందీప్,పాల్గొన్నారు.

ఇంధనపొదుపు .. ముందు తరాలకు మదుపు



ర్యాలీలో పాల్గొన్న ఈఈ కృష్ణనాయక్,

ఉయ్యూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఇంధనం పొదుపుచేయడం భావితరాలకు మదుపు చేయడమే అవుతుందని ఏపీసీపీడీ సీఎల్ ఉయ్యూరు ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్ డి.కృష్ణనాయక్ అన్నారు. జాతీయ ఇందన పొదుపు వారోత్సవంలో భాగంగా ఉయ్యూరులో ఎగ్జిగ్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. సౌరశక్తిని వినియోగించి విద్యుత్‌శక్తిగా తయారుచేసుకునేందుకు పీఎం సూర్యోఘర్ సోలార్ ఎంత గనో ఉపయోగ పడుతుందన్నారు. దీనివల్ల డబ్బు ఆదాకావడంతో పాటు మిగులు విద్యుత్ ఉంటే విద్యుత్ సంస్థకు ఇవ్వొచ్చని కృష్ణనాయక్ అన్నారు. డిప్యూటీ ఈఈ హేమకుమార్, పట్టణ ఏఈ బసవశాస్త్రులు, రూరల్ ఏఈ నాగేశ్వరరావు, తోట్లవల్లూరు ఏఈ బి.దేవదాసు, పాల్గొన్నారు.

బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ : బొప్పూడి



నివాళులర్పిస్తున్న స్థానిక టీడీపీ నాయకులు

కంకిపాడు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : అటు సినీ రంగంతో పాటు ఇటు రాజకీయాల్లోనూ ఎన్టీఆర్ ఓ చరిత్ర అని టీడీపీ కంకిపాడు మండల పార్టీ కార్యాలయ బాధ్యుడు బొప్పూడి శివరామ కృష్ణ అన్నారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల కార్యాలయంలో ఆయన పాల్గొన్నారు. టీడీపీ ఆవిర్భావం తోనే బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. స్థానిక టీడీపీ నాయకులు కొండా నాగేశ్వరరావు, చలవాది రాజా గురవయ్య, వణుకూరు విక్రం, జరుగు శ్రీనివాస్, బత్తుల కామేశ్వర రావు, ఏనుగు జయప్రకాశ్, అన్నవరపు శివపార్వతి, వెంకట్, ఎస్‌కె. సలీం,పాల్గొన్నారు.

దోమల నివారణకు చర్యలు

కంకిపాడు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : దోమల వ్యాప్తి నివారణకు చర్యలు చేపడుతున్నట్లు ఉప్పలూరు సర్పంచ్ లాం సోనియా అన్నారు. ఉప్పలూరు గ్రామంలోని నీటి కాలువలు, డ్రెయినేజీల్లో శనివారం చేపలు వదిలారు. ఈ సందర్భంగా సర్పంచ్ లాం సోనియా మాట్లాడుతూ గ్రామంలో దోమల బెడద అధికంగా ఉందన్నారు. కాలువలు, డ్రెయినేజీలలో చేపలు వదలడం వల్ల దోమల వ్యాప్తిని అరికట్ట వచ్చన్నారు. అదే విధంగా గ్రామంలో పాత టైర్లు, కొబ్బరి బోండాల వ్యర్థాల్లో నీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు. ప్రజలు తమ నివాసాల పరిసర ప్రాంతాల్లో మురుగు నీరు నిలువ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మలేరియా అధికారి జీవీవీ శ్రీనివాసరావు, ఎంపీహెచ్‌ఈవోలు శ్రీనివాసరావు, కృష్ణారావు, హెల్త్ అసిస్టెంట్ కెనడి, శ్రీధర్ కుమార్, శ్యాం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గురు దత్త జయంతి

హనుమాన్‌జంక్షన్‌రూరల్ : త్రిమూర్తుల తత్వాలను మూర్తీభవించి అవిర్భవించినదే దత్తావతారమని అర్చకులు శ్రీనివాసరావు తెలిపారు. వీరవల్లిలోని షిరిడీసాయి ఆలయంలో శనివారం గురు దత్త జయంతి సందర్భంగా సహస్ర పుష్పార్చన, అష్టోత్తర, ప్రత్యేక అభిషేక పూజలు నిర్వహించారు. తదనంతరం నిర్వహించిన పంచామృతాభిషేక పూజలో ఆలయ కమిటీ సభ్యులు కొడెబోయిన బాబి, రావి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక సేవే ధ్యేయం

ఉంగుటూరు : సామాజిక సేవే పరమావధిగా పేదల అభ్యున్నతి, ప్రజారోగ్య పరిరక్షణే ధ్యేయంగా వన్‌వే మిషన్ సంస్థ చేపడుతున్న సేవాకార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తున్నట్లు ఆ సంస్థ సెక్రటరీ కొడాలి జోయెల్, డైరెక్టర్ స్వర్ణలత అన్నారు. మండలంలోని పొట్టిపాడులో వన్‌వేమిషన్ ఆధ్వర్యంలో స్థానిక బెస్ట్‌పబ్లిక్‌స్కూల్ ప్రాంగణంలో శనివారం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వన్‌వే మిషన్ ప్రతినిధులతోపాటు ఉపాధ్యాయులు, సిబ్బంది, పాల్గొన్నారు.

చెన్నుపాటి పోరాటం ఉపాధ్యాయులకు స్ఫూర్తి

హనుమానజంక్షన్: ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం నిబద్ధతతో చెన్నుపాటి లక్ష్మయ్య చేసిన పోరాటం ఉపాధ్యాయలకు స్ఫూర్తిదాయకమని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి వెలమర్తి రవిబాబు అన్నారు. శనివారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో యూటీఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు చెన్నుపాటి లక్ష్మయ్య వర్ధంతి వేడుకను యూటీఎఫ్ బాపులపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు.యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు కె. భగీరధి,మండల సహ అధ్యక్షుడు డి. భాస్కరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీహరి,కోశాధికారి నాగరాజు, బేత శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

హనుమాన్‌జంక్షన్, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి):అనారోగ్యంతో బాధ పడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వీరవల్లి గ్రామానికి చెందిన ముద్రబోయిన తిరుపతమ్మకు మానవత హనుమాన్‌జంక్షన్ శాఖ వైద్య ఖర్చులకు రూ.7500లు ఆర్థిక సాయం అందించింది. శనివారం స్థానిక ఏలూరు రోడ్డులోని మానవతా కార్యాలయంలో బాధితురాలికి మానవత రాష్ట్ర అధ్యక్షుడు కోటేశ్వరరావు ఆర్థికసాయం అందజేశా రు. శాఖ అధ్యక్షుడు జి.జయరామచంద్రరావు, పాబోలు గణేష్, సూర్యనారాయణ, సుబ్బారావు, పాల్గొన్నారు.

ధనుర్మాస పూజలు రేపు

హనుమాన్‌జంక్షన్: లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో సోమవారం నుండి వచ్చే ఏడాది జనవరి 13 వరకు ధనుర్మాస వ్రత మహోత్సవాలు నిర్వహిస్తున్నట్టు ఆలయ ట్రస్టీలు కాకాని వెంకటేశ్వరరావు(బాబు),తవ్వా పూర్ణచంద్రరావు,ఈవో వై.శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

పేదలకు అన్నసంతర్పణ

హనుమాన్‌జంక్షన్: నూజివీడు రోడ్డులోని లక్ష్మీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం వద్ద శనివారం వేలేరు అవిర్నేని తారక బ్రహ్మం, దోనవల్లి పుష్పావతి ఛారిట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఆలయం వద్ద ట్రస్టు నిర్వాహకులు గత ఆరేళ్లుగా ప్రతీ శనివారం అన్నదానం నిర్వహిస్తున్నారు. ప్రతీ వారం 250 మంది పేదలతో పాటు ఆలయానికి వచ్చే భక్తులకు అన్నసంతర్పణ చేస్తున్నట్లు ట్రస్టు సభ్యులు నందిగం స్వామి తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు అవిర్నేని రాధాకృష్ణ, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఒకరు మృతి, మరొకరికి గాయాలు

ఉంగుటూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఎదురెదురుగా ద్విచక్రవాహనాలు ఢీకొన్న ప్రమాదంలో ఓ వృద్ధుడు మృతిచెందిన సంఘటన ఉంగుటూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై యు.గోవిందు తెలిపిన వివరాల ప్రకారం లంకపల్లి అగ్రహారంకు చెందిన పెరతోటి రాంబాబు(60)శనివారం ఉదయం 11గంటల సమయంలో ఉంగుటూరు పెట్రోల్ బంక్‌లో ఆయిల్ కొట్టించుకునేందుకు తన టీవీఎస్ ఎక్సెల్ బండిపై ఉంగుటూరువైపు వస్తున్నాడు. అదే సమయంలో కొయ్యగూరపాడు గ్రామానికి చెందిన తాటిపాముల భార్గవ్(23)ఉంగుటూరునుండి నందమూరు వైపు బైక్‌పై వెళ్తున్నాడు. బుడమేరు కాలువ వంతెన దాటిన తర్వాత మలుపులో ఎదురుగా వస్తున్న వృద్ధుడి ఎక్సెల్ బండిని భార్గవ్ బైక్ ఢీకొట్టింది. స్థానికులు క్షతగాత్రుడిని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారు. కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

హనుమాన్‌జంక్షన్: స్థానిక ఏలూరు రోడ్డులో బొమ్ములూరు వద్ద శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ముసునూరు మండలం బలివే గ్రామానికి చెందిన ఎనికేపల్లి రమేష్ తీవ్రంగా గాయపడ్డాడు. ఎస్సై సురేష్ తెలిపిన వివరాలు ప్రకారం రమేష్ ద్విచక్ర వాహనంపై సర్వీస్ రోడ్డులో జంక్షన్ నుండి ఏలూరు వైపు వెళుతుండగా ఎదురుగా వస్తున్న కారు ఢీ కొంది. ఈ ప్రమాదంలో గాయపడిన రమేష్‌ను ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్నాడు. కేసు నమోదు చేసి .దర్యాప్తు చేస్తున్నారు.

కలశజ్యోతికి సకల కళార్చన

వన్‌టౌన్, సత్యనారాయణపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): కనకదుర్గమ్మ భవానీ మండల దీక్షలను పురస్కరించుకుని కలశజ్యోతి ఊరేగింపు శనివారం సాయంత్రం శివరామ నామ క్షేత్రం ప్రాంగంణ సకల కళార్చనలతో శోభిల్లింది. దుర్గగుడి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ సాంస్కృతిక ప్రదర్శనలతో సనాతన ధర్మ ప్రచారం, ధర్మప్రచారం, ఆధ్యాత్మిక వ్యాప్తి కొనసాగింది. ఆధ్యాత్మిక, ధార్మిక, ప్రాచీన, సంప్రదాయ కళా ప్రదర్శనల మేళవింపులో వికారాబాద్ అటవీ ప్రాంతానికి చెందిన గిరిజనుల కొమ్ము కోయ నృత్యం (కొమ్ము డోలు), కేరళ రాష్ట్రంలోని పాలక్కాడ్‌కు చెందిన సంప్రదాయ చెండా మేళం - పంచ వాయిద్యం, తూర్పు గోదావరి పిఠాపురానికి చెందిన సంప్రదాయ గరగ నృత్యం, రాజమండ్రి, ఏలూరు, విజయవాడకు చెందిన మహిళా కోలాట నృత్య బృందాలు, కృష్ణాజిల్లా గరికపర్రుకి చెందిన జానపద డప్పులు (తప్పెట్లు) కళా బృందం, అమలాపురానికి చెందిన వీర నాట్యం (వీరభద్ర నృత్యం) బృందం, విజయవాడకి చెందిన శ్రీ వాగ్దేవి కూచిపూడి నృత్యాలయ నాట్యాచార్య సప్పా శివకుమార్ ఆధ్వర్యంలో దుర్గాదేవి, పరమేశ్వరుని వేషధారణతో కూచిపూడి కళాకారులు ప్రదర్శన చేశారు. విభిన్న అరుదైన కళా ప్రదర్శనలు ఏర్పాటు చేయడం పట్ల భవానీ భక్తులు, ప్రజా ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. ఈవో కె.ఎస్.రామారావు కళా బృందాలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి ఆలయ సంప్రదాయ ప్రదర్శనల ఏర్పాటు భవిష్యత్తు తరాలకి భక్తి, సంస్కృతులను నేర్పిస్తుందన్నారు. అంతరించిపోతున్న కళారూపాలైన

ఏడు కిలోమీటర్ల ఊరేగింపులో ఇవే ప్రధాన ఆకర్షణ



కలశజ్యోతి ఉత్సవాన్ని ప్రారంభిస్తున్న దుర్గగుడి ఈవో రామారావు

అంతరించిపోతున్న కళారూపాలను ఒక్కచోట చేర్చే ప్రయత్నం దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానం ఈవో కేఎస్ రామారావు చేపట్టారు. శనివారం కలశ జ్యోతి ఊరేగింపులో ఈ సంఘటన జరిగింది. మన రాష్ట్రానికి చెందిన సంప్రదాయ కళలెన్నో ఉన్నాయి. చాలా వరకు కనుమరుగవుతున్నవాటిని మనముందుకు తెచ్చే ప్రయత్నం చేశారు. శనివారం దుర్గగుడి ఆధ్వర్యంలో జరిగిన కలశస్థాపన ఊరేగింపులో ఈ కళారూపాలను ప్రదర్శించారు. వీటిని చూసేందుకు జనం భారీగా తరలివచ్చారు.



కోలాట నృత్యం



గరగ నృత్యం



కూచిపూడి నృత్యం



వీరనాట్యం



కొమ్ము డోలు



తప్పెట్లు



చెండా మేళం - పంచ వాయిద్యం

కొమ్ము కోయ (ఈ ప్రదర్శనలో అడవి దున్న కొమ్ములు ధరించిన గిరిజన పురుషులు డోలు వాయిస్తుండగా, నెమలీకలు ధరించిన గిరిజన స్త్రీలు లయబద్ధంగా నృత్యం చేస్తారు. తెలంగాణ వికారాబాద్, ఆదిలాబాద్, ఆంధ్ర అల్లూరి జిల్లా చింతూరులో మాత్రమే ఈ కళాకారులు ఉన్నారు). వీర నాట్యం (వీర భద్ర నృత్యం) ఈ కళ గోదావరి జిల్లాల్లో కొంతమంది కళాకారులు మాత్రమే ఉన్నారు. దక్షయజ్ఞంలో తనకు జరిగిన అవమానంతో సతీదేవి అగ్నికి ఆహుతవ్వగా, పరమశివుని ఆగ్రహంతో ఆయన జటాజూటం నుంచి ఆవిర్భవించిన వీరభద్రుని అంశతో చేసే నృత్యమే ఈ వీర నృత్యం. ఇలాంటి కళారూపాలు ఏర్పాటు చేయడం పట్ల భక్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఊర్వశిసెంటర్, గాంధీనగర్, అలంకార్ సెంటర్, బీసెంట్ రోడ్డు, ఏలూరు రోడ్డు, పాతబస్టాండ్, బందరురోడ్డు, పోలీస్ కంట్రోల్ రూమ్, ఫ్లైఓవర్, కెనాల్ రోడ్డు, వినాయకుడి గుడి, రథం సెంటర్ మీదుగా ఉత్సవం సాగింది. ఈ ఉత్సవంలో పలు ప్రాంతాల నుంచి భవానీ దీక్షాదారులు సంప్రదాయ ఎర్రని దుస్తులు ధరించి ఉత్సవంలో పాల్గొన్నారు. ఎర్రటి కాంతులతో వెలుగుతున్న దీపాలను ఎర్రటి దుస్తులు ధరించి, భవానీ దీక్షాదారులు అత్యంత భక్తి ప్రపత్తులతో చేతబూని జై దుర్గా, జైజైదుర్గా అంటూ నామస్మరణ చేస్తూ ఉత్సవానికి ప్రత్యేకత తీసుకువచ్చారు. ఈవో రామరావు దంపతులు శివరామకృష్ణ క్షేత్రంలో జ్యోతులకు నిర్వహించిన పూజలో పాల్గొన్నారు. వైదిక కమిటీ సభ్యులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

18న దుర్గగుడిలో కానుకల లెక్కింపు

వన్‌టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): దుర్గగుడిలో ఈనెల 18న ఉదయం 8 గంటల నుంచి మల్లికార్జున మహామండపంలోని 6వ అంతస్తులో కానుకల లెక్కింపు జరుగుతుందని ఈవో కె.ఎస్.రామారావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కానుకల లెక్కింపు పూర్తి పారదర్శకతతో జరుగుతుందని, దేవదాయ శాఖ అధికారులు, సిబ్బంది, సేవాదారులు పాల్గొంటారని, ముందస్తు అనుమతితో లెక్కింపులో పాల్గొనాల్సి ఉంటుందన్నారు.

మరో మోసం!

(5వ పేజీ తరువాయి)

పనులు పలు విమర్శలకు తావిస్తున్నాయి. సొంత స్థలాల రేట్లను పెంచుకోవడానికి ల్యాంకో ఎన్‌హెచ్ అధికారులు, మేఘా కంపెనీతో కలసి పక్కా ప్లాన్ చేసుకుని తమను బలిచేసిందని అప్రూవ్డ్ లేఅవుట్ ప్లాట్ల కొనుగోలుదారులు బావురుమంటున్నారు. ల్యాంకో సంస్థ ప్రయోజనం కోసం తమను నాశనం చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. నున్న పంచాయతీ పరిధిలో 2008లో జనచైతన్య సంస్థ అప్రూవ్డ్ లేఅవుట్‌ను వేసింది. మొత్తం 200 ప్లాట్లతో వేసిన వెంచర్‌లో అనేక మంది ప్లాట్లను కొనుగోలు చేశారు. 2009లో ల్యాంకో సంస్థకు చెందిన హైటెన్షన్ విద్యుత్ వైర్లు వెంచర్ మీదుగా వెళ్లడంతో అప్పట్లో ఆ సంస్థ 15 ప్లాట్ల వరకు కొనుగోలు చేసి టవర్లను ఏర్పాటు చేసుకుంది. పశ్చిమ బైపాస్ పనుల్లో భాగంగా వైర్ల డైవర్షన్ పనులు జరుగుతున్న నేపథ్యంలో ల్యాంకోకు చెందిన స్థలాల్లో ఉన్న విద్యుత్ స్తంభాలను పూర్తిగా తొలగించే విధంగా పనులు చేపట్టడంపై తీవ్ర ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే కాంట్రాక్ట్ సంస్థతో కుమ్మక్కైన ల్యాంకో సంస్థ టవర్ల డైవర్షన్ పేరుతో వారి భూముల్లోని స్తంభాలను తొలగించి ఇతర ప్లాట్లలోకి మళ్లిస్తుందని వెంచర్‌లోని ప్లాట్ల కొనుగోలుదారులు ఆరోపిస్తున్నారు. డైవర్షన్ పనుల కారణంగా ల్యాంకోకు చెందిన 15 ప్లాట్లలో స్తంభాలు, వైర్లు తొలగించుకుని ఆ భారాన్ని 45 ప్లాట్ల యజమానులపై మోపుతోందని విమర్శిస్తున్నారు. విద్యుత్ టవర్ల ఎత్తు పెంచితే రెండింటితో అయిపోయే పనులను ఐదు టవర్లను అదనంగా వేసి సమీప ప్లాట్ల యజమానులు, రైతులను నష్టపరుస్తున్నారని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ల్యాంకో చర్యల కారణంగా సుమారు రూ.17 కోట్లు రైతులు, ప్లాట్ల యజమానులు నష్టపోతున్నారని ఇది దుర్మార్గమని ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం, అధికారులు స్పందించి తమ భూములను కాపాడాలని వేడుకుంటున్నారు.



మంత్రి పార్థసారథికి వినతిపత్రం అందజేస్తున్న ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ నేతలు

జర్నలిస్టులకు మేలు చేస్తాం

● మంత్రి పార్థసారథి

వన్‌టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): జర్నలిస్టులకు మేలుచేసే పలు అంశాలపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని రాష్ట్ర పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖల మంత్రి కొలుసు పార్థసారథి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ సీనియర్ నేతలు ధవళేశ్వరపు రవికుమార్, గొడబ రాంబాబు మంత్రిని విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జర్నలిస్టులకు సంబంధించిన పలు సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చి వినతిపత్రం అందజేశారు. అర్హులందరికీ అక్రిడిటేషన్లు మంజూరు చేయాలని కోరారు. నిబంధనల పేరుతో గత ప్రభుత్వం అనేకమంది వర్కింగ్ జర్నలిస్టులను అక్రిడిటేషన్లకు దూరం చేసిందని వివరించారు. సీనియర్ వర్కింగ్ జర్నలిస్టులకు ఫ్రీలాన్సర్స్ విభాగంలో అక్రిడేషన్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టులకు దశాబ్దాల సొంతింటి కలను సాకారం చేయాలని కోరారు. వర్కింగ్ జర్నలిస్టులకు ప్రమాద బీమా పథకాన్ని పునరుద్ధరించాలని, పాత్రికేయులపై దాడుల నియంత్రణకు జిల్లాల్లో అటాక్స్ కమిటీలను ఏర్పాటు చేయాలని కోరారు. సావదానంగా విన్న మంత్రి సానుకూలంగా స్పందించారు. జర్నలిస్టులకు మేలుచేసేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేశారు.

కృష్ణా వర్శిటీ టీటీలో పీబీ సిద్ధార్థకు కాంస్యం

విజయవాడ స్పోర్ట్స్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నగరంలో కేవీఎస్ఆర్ స్కాప్స్ కళాశాలలో ఇటీవల జరిగిన కృష్ణా వర్శిటీ అంతర్ కళాశాలల టేబుల్ టెన్నిస్ పోటీల్లో మొగల్రాజపురం పీబీ సిద్ధార్థ కళాశాల క్రీడాకారులు కాంస్యంతో సత్తా చాటారు. క్రీడాకారులు మరిన్ని విజయాలను సాధించాలని కళాశాల యాజమాన్యం ఆకాంక్షించింది. కళాశాలలో జరిగిన అభినందన సభలో ప్రెసిడెంట్ డాక్టర్ పీ నాగేశ్వరరావు, సెక్రటరీ లక్ష్మణరావు, కన్వీనర్ ఎస్ వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎం రమేష్, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణారెడ్డి అభినందించారు.

బీసీల అభ్యున్నతే టీడీపీ లక్ష్యం

● గురుమూర్తి ప్రమాణస్వీకారోత్సవంలో ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ

పటమట, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): బీసీల అభ్యున్నతే లక్ష్యంగా అన్ననందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఎన్టీఆర్ తనయుడు నందమూరి రామకృష్ణ చెప్పారు. విజయవాడ బెంజిసర్కిల్‌లో శనివారం లారీ ఓనర్స్ అసోసియేషన్ హాల్లో జరిగిన వీరంకి వెంకట గురుమూర్తి ప్రమాణ స్వీకారానికి రామకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సమ సమాజ స్థాపన ధ్యేయంగా ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని, అప్పటి నుంచి బీసీలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పిస్తూ బీసీల అభ్యున్నతికి పాటుపడుతోందన్నారు. పార్టీలో కష్టపడినవారికి గుర్తింపు లభిస్తుందనటానికి వీరంకి గురుమూర్తి ఒక ఉదాహరణ అన్నారు. టీడీపీ సీనియర్ నేత టీడీ జనార్థన్ మాట్లాడుతూ గురుమూర్తి నిబద్ధత గల నేతని కొనియాడారు. పలువురు మంత్రులు, నేతలు గురుమూర్తి నాయకత్వ లక్షణాలను కొనియాడారు. కొలుసు పార్థసారధి, అనగాని సత్యప్రసాద్, సత్యకుమార్ యాదవ్, పలువురు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, ఎంపీలు, మాజీ మంత్రులు పాల్గొన్నారు

ఇంటి ముందు పార్క్ చేసిన బైక్ దగ్ధం

విద్యాధరపురం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఇంటి ముందు పార్కింగ్ చేసిన బైక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దగ్ధం చేసినట్టు శనివారం భవానీపురం పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది. భవానీపురం, గుడివాడ రామారావు వీధిలో షేక్ నజీర్ తల్లిదండ్రులతో ఉంటున్నాడు. ఫ్రూట్ మార్కెట్‌లో గుమస్తాగా పనిచేస్తున్నాడు. ఈనెల 12న రాత్రి 9 గంటలకు తన బైక్‌ను ఇంటి ముందు పార్కింగ్ చేశాడు. ఆ రోజు అర్ధరాత్రి 2.40 గంటలకు బండి దగ్ధమవుతుండగా ఇంటి ఓనర్ నజీర్ తల్లిదండ్రులకు ఫోన్ చేసి సమాచారం చెప్పాడు. వారు బైక్ దగ్గరకు వచ్చి చూడగా అప్పటికే పూర్తిగా బైక్ దగ్ధమైంది. వెంటనే వారు కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేశారు. పోలీసులు ఘటనా ప్రాంతానికి వెళ్లి పరిశీలించి, బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. నజీర్ తల్లి షేక్ తహేరున్నీసా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. .

రైళ్ల అభిమానులకూ ప్రత్యేక లోగో!

రైల్వేస్టేషన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): రైల్వేకు సంబంధించిన ఫొటోగ్రాఫ్‌లు, కథనాలు, తదితరాలను సులభంగా పొందేందుకు రైలు అభిమానుల కోసం ప్రత్యేకంగా ఒక లోగోను ఆవిష్కరించారు. ఈ లోగోను విజయవాడ రైల్వే డివిజన్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ నుస్రత్ ఎం మండ్రూపకర్ రూపొందించారు. దాన్ని శనివారం డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డీఆర్ఎం మాట్లాడుతూ భారతీయ రైల్వేకు అభిమానులు ఆత్మగా నిలుస్తున్నారన్నారు. రైల్వేల ఎదుగుదలకు మిలియన్ల మంది ప్రయాణికులు ఎంతో దోహదం చేస్తున్నారన్నారు. ఈ లోగో వారి ప్రయత్నాలకు ఊతమిస్తుందని, రైల్వే ఉజ్వల భవిష్యత్తు వైపుకు దారితీస్తుందన్నారు. వివిధ సామాజిక కార్యక్రమాల్లో ప్రయాణికుల భాగస్వామ్యం కోసం రైలు భద్రత, వారసత్వ పరిరక్షణ గురించి అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆధునికత జోడించి రైల్వే వ్యవస్థ స్థిరమైన అభివృద్ధికి తాము దృష్టి సారించామని, ఇందుకు రైలు అభిమానుల, ప్రయాణికుల మద్దతు కీలకమన్నారు. ఎస్‌సీఆర్ రైల్వే ఫ్యాన్స్ లోగో 125 మంది కంటే ఎక్కువ ఉన్న ఔత్సాహిక, వృత్తి ఫొటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, బ్లాగర్లు ఉన్నారన్నారు. హైదరాబాద్, విజయవాడ, కడప, బెంగళూరు, రాజమండ్రి, విశాఖపట్నం ప్రాంతాల నుంచి 25 మంది రైలు అభిమానులు పాల్గొన్నారు. పీఆర్‌వో నుస్రత్ ఎం మండ్రూపకర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.



లోగోను ఆవిష్కరిస్తున్న డీఆర్ఎం నరేంద్ర ఏ పాటిల్

కూటమి హవా!

(5వ పేజీ తరువాయి)

నిలిచాయి. పెందూరులో జనసేన రెండు వర్గాలు ఏర్పడడంతో వివాదం రేగింది. దీనితో ఎన్నిక నిలుపుదల చేశారు. మనిమేశ్వరంలో ఏడు టీసీ స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. పెదతుమ్మిడి 12 టీసీలకు నామినేషన్లు దాఖలు కాలేదు. ఎన్నికలు జరిగిన ఏడు నీటి సంఘాలను టీడీపీ ఏకగ్రీవంగా గెలుచుకుంది.

లాటరీలో గెలిచాడు

జగ్గయ్యపేట మండలంలో పోచంపల్లి నీటి సంఘం పరిధిలో 12 టీసీలు ఉన్నాయి. ఆరో టీసీకి టీడీపీ నేతలు రెండు వర్గాలుగా విడిపోయి నామినేషన్లు దాఖలు చేశారు. టీడీపీ రెబల్‌గా పింగళి రామకృష్ణారెడ్డి, టీడీపీ నుంచి వెల్లంపల్లి సత్యనారాయణ నామినేషన్ దాఖలు చేశారు. ఇద్దరు అభ్యర్థులకు చెరో 22 ఓట్లు వచ్చాయి. దీనితో అధికారులు లాటరీ విధానంలో వెల్లంపల్లి సత్యనారాయణ ఎన్నికైనట్టు ప్రకటించారు. అనుమంచిలో 12 టీసీలు ఉండగా మూడు స్థానాలకు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయకపోవడంతో ఎన్నిక ఆగింది. బూదవాడలో 12 టీసీలు ఉన్నాయి. ఏకగ్రీవమయ్యాయి. అధ్యక్ష పదవి జనసేన కైవసం చేసుకుంది.

● పెదపారుపూడి మండలం మోపర్రు నీటి సంఘానికి ఉన్న 12 టీసీలు ఏకగ్రీవమయ్యాయి. ఈ టీసీలను కూటమి సొంతం చేసుకుంది. 11 టీసీలను టీడీపీ, ఒక టీసీని జనసేన తమ ఖాతాలో వేసుకున్నాయి.

● పెనుగంచిప్రోలు మండలంలో 13 టీసీలు ఉండగా అన్నింటినీ కూటమి అభ్యర్థులు కైవసం చేసుకున్నారు. పెనుగంచిప్రోలులో మేజర్ ఇరిగేషన్ కింద రెండు, ముళ్లపాడు రెండు, తోటచర్ల ఒకటి, నవాబుపేట ఒకటి, అనిగండ్లపాడు ఒకటి టీసీ ఉన్నాయి. మీడియంలో ముచ్చింతాల ఒకటి, పెనుగంచిప్రోలు ఒకటి, అనిగండ్లపాడు ఒకటి, గుమ్మడిదుర్రు ఒకటి ఉండగా మైనర్‌లో నవాబుపేట ఒకటి, కొనకంచి ఒకటి చొప్పున టీసీ స్థానాలు ఉన్నాయి. మండలంలో 13 నీటి సంఘాల అధ్యక్ష పీఠాలను టీడీపీ కైవసం చేసుకోగా, పెనుగంచిప్రోలు నీటి సంఘ అధ్యక్షుడి స్థానాన్ని జనసేన తీసుకుంది.

● గుడివాడ రూరల్ మండలంలో ఐదు నీటి సంఘాలు ఉన్నాయి. 60 టీసీ స్థానాలు ఉన్నాయి. ఈ ఐదు నీటి సంఘాల అధ్యక్ష పదవులను టీడీపీ కైవసం చేసుకుంది.

● రెడ్డిగూడెం మండలంలో 26 నీటిసంఘాలు ఉన్నాయి. వాటిలో 24 నీటి సంఘాలను కూటమి ఏకగ్రీవంగా గెలుచుకుంది. రంగాపురం చెరువులకు రెండు నీటి సంఘాలు ఉన్నాయి. రావుల ట్యాంక్, జంట కుంటల ట్యాంక్ ఉన్నాయి. ఇందులో ఒక చెరువు సంఘం పరిధిలో వైసీపీ బలం ఎక్కువగా ఉంది.

● తిరువూరు మండలంలో ఆరు మేజర్‌లో 72 టీసీలు, 16 మైనర్‌లో 96 టీసీలు ఉన్నాయి. మొత్తం 168 టీసీలు ఏకగ్రీవమయ్యాయి. వత్సవాయిలో 12 టీసీలు ఉండగా అన్నీ ఏకగ్రీవమయ్యాయి.

● ఏ.కొండూరు మండలంలో మొత్తం 12 నీటి సంఘాలు ఉన్నాయి. కొత్తరేపూడి తాళ్ల చెరువు నీటి సంఘాన్ని ఏకగ్రీవం చేసుకోవాలనుకున్నారు. ఆరు స్థానాలకు మార్కెటింగ్ మాజీ చైర్మన్ రమేష్‌రెడ్డి వర్గంగా కొప్పుల బాబూరెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. ఇందులో ఐదు స్థానాలను రమేష్‌రెడ్డి వర్గం గెలుచుకుంది.

సీఎం రాకకు ఏర్పాట్ల పరిశీలన

● అధికారులతో మంత్రి చర్చలు ● నేడు తుమ్మలపల్లిలో పొట్టి శ్రీరాములు వర్ధంతి

వన్‌టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరగనున్న పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని జరగనున్న సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా శనివారం సమాచార శాఖ, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి ఏర్పాట్లను పరిశీలించారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణదినంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని, అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారికంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరగనున్న సభకు సీఎం చంద్రబాబు హాజరు కానున్నారని, ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సమాచార, పౌరసంబంధాల శాఖ డైరెక్టర్ హిమాన్షు శుక్లా, ఏపీ ఆర్య వైశ్య డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, సబ్ కలెక్టర్ కావూరి చైతన్య, పశ్చిమ కార్యాలయం కార్యదర్శి పి.శ్రీధర్ ఉన్నారు.

ఏర్పాట్లలో లోపాలు ఉండరాదు: వీఎంసీ కమిషనర్

తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం జరగనున్న సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరుకానున్న దృష్ట్యా చేపట్టిన ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని వీఎంసీ కమిషనర్ అధికారులను ఆదేశించారు. శనివారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. అధికారులను వివరాలు అడిగి తెలుసుకుని సూచనలు చేశారు. తాగునీటి సరఫరాలో అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా ఉండాలని ఆదేశించారు. వీఎంసీ చీఫ్ ఇంజనీర్ ఆర్.శ్రీనాథ్, చీఫ్ సిటీ ప్లానర్ జి.వి.జి.ఎస్.వి.ప్రసాద్, సూపరింటెండెంట్ ఇంజనీర్లు సత్యకుమారి, సత్యనారాయణ, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.



అధికారులతో మాట్లాడుతున్న మంత్రి కొలుసు పార్థసారథి



ఉత్సాహంగా శ్రీమతి అమరావతి పోటీలు

ఇబ్రహీంపట్నం, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్ని రంగాల్లో ముందుకు దూసుకెళుతున్నారని ప్రముఖ సినీ హాస్యనటుడు, మాజీ ఎంపీ బాబూమోహన్, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ అంబికా కృష్ణ అన్నారు. తేజాస్ ఎలైట్ ఆధ్వర్యంలో ఎన్టీటీపీఎస్ గ్రౌండ్స్‌లో శనివారం శ్రీమతి అమరావతి సంప్రదాయ ఫ్యాషన్ షో 9వ సీజన్ గ్రాండ్ ఫైనల్స్ అత్యంత ఘనంగా జరిగాయి. సంప్రదాయ వస్త్రధారణతో మొత్తం 50 మంది ఈ పోటీల్లో పాల్గొనగా 30 మంది రన్నర్స్‌గా నిలిచారు. మొదటి రన్నరప్‌గా ప్రదీపిక, రెండో రన్నరప్‌గా శాంతి నిలవగా శ్రీప్రియ విన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులతో పాటు నటీమణులు సురభి, దివి వైద్య, అర్చన, కామ్నా జెఠ్మలాని, తేజాస్ ఎలైన్ ఎండీ తేజశ్వి తాతినేని, సీఈవో టి.ప్రదీప్ చౌదరి పాల్గొని మాట్లాడుతూ ఎనిమిదేళ్లుగా దిగ్విజయంగా పోటీలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీల వల్ల మహిళల్లో దాగి ఉన్న సృజనాత్మకత, సమర్థత వెలికి తీయడం ఎంతో తేలికవుతుందన్నారు.



గుజరాత్ స్పోర్ట్స్ హాస్టల్, బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర జట్ల మధ్య మ్యాచ్

జాతీయ ఇన్విటేషన్ వాలీబాల్‌లో ఎస్ఆర్ఎం వర్శిటీ ముందంజ

● నేటితో ముగియనున్న టోర్నీ

విజయవాడ స్పోర్ట్స్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నగరంలోని వీఆర్ సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాల ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న నాదెళ్ల బసవపూర్ణయ్య (ఎన్‌బీపీ) ట్రస్ట్ అఖిలభారత ఇన్విటేషన్ వాలీబాల్ మహిళల టోర్నమెంట్‌లో మూడోరోజు జరిగిన మ్యాచ్‌లతో ఎస్ఆర్ఎం యూనివర్శిటీ ముందంజలో నిలిచింది. శనివారం నాటి మ్యాచ్‌లతో మొత్తం 12 జరగ్గా 8 పాయింట్లతో ఆ జట్టు అగ్రస్థానంలో నిలిచింది. 6 పాయింట్లతో బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, జేఈపీఏఐఆర్ యూనివర్శిటీ టీమ్‌లు రెండో స్థానంలో కొనసాగుతున్నాయి. తమిళనాడు క్రీడాప్రాధికార సంస్థ(ఎస్ఏటీ) నాలుగోస్థానంలో నిలిచాయి. ఈ సందర్భంగా మాజీ వాలీబాల్ ప్లేయర్స్ డి.ప్రభాకరరాజు, సింహారావు, తులసీరెడ్డి, రామకృష్ణంరాజును ముఖ్య అతిథులు ఉయ్యూరు మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ(నాని), వీఆర్ సిద్ధార్థ కళాశాల డైరెక్టర్ బి పాండురంగారావు మెమెంటో, దుశ్శాలువాలతో సత్కరించారు. సిద్ధార్థ అకాడమీ జాయింట్ సెక్రటరీ లలిత్ ప్రసాద్ పాల్గొనగా, నిర్వాహకులు నాదెళ్ల బ్రహ్మాజీరావు, దోనేపూడి దయాకర్‌రావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఆదివారం టోర్నీ ముగుస్తుందని, విజేతలకు రూ.2.25 లక్షల నగదు బహుమతులు, ట్రోఫీలను ప్రధానం చేయనున్నారు.

రాష్ట్ర సీనియర్ కబడ్డీ టోర్నీలో ఉమ్మడి కృష్ణా జట్ల సత్తా

ప్రకాశం జిల్లా సంతనూతలపాడులో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి 71వ సీనియర్, మహిళల, పురుషుల కబడ్డీ టోర్నీలో ఉమ్మడి కృష్ణా జట్లు ముందంజ వేశాయి. మహిళా జట్టు తన సత్తా చాటి విన్నర్‌గా నిలవగా, పురుషుల జట్టు మూడో స్థానంలో నిలిచిందని జిల్లా అసోసియేషన్, అధ్యక్షుడు నాంచారయ్య, కార్యదర్శి రవికుమార్ తెలిపారు. సత్తా చాటిన జట్లను ఏపీ కబడ్డీ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటరెడ్డి, యలమంచిలి శ్రీకాంత్ అభినందించారు.

నేడు ఉమ్మడి కృష్ణా కబడ్డీ ఎంపికలు

ఉమ్మడి కృష్ణా జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15న మధ్యాహ్నం 2 గంటలకు తాడంకిలోని జెడ్పీహైస్కూల్ ప్రాంగణంలో జూనియర్ బాలబాలికల జట్ల ఎంపికలను నిర్వహిస్తున్నట్టు జిల్లా అసోసియేషన్ సెక్రటరీ పీ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎంపికలకు 2005 జనవరి 11 తర్వాత పుట్టిన వారై బాలుర బరువు 70 కేజీలు, బాలికల బరువు 65 కేజీలు ఉండాలన్నారు. ఎంపికైన వారిని రావులపాలెంలో ఈ నెల 22 నుంచి 25 వరకు జరిగే రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. వివరాలకు 9704063555 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

బ్రాయిలర్ ధరలు

అమరావతి (రూ.లలో)

బ్రాయిలర్ బర్డ్	112, 120, 131
చికెన్ విత్ స్కిన్	210
చికెన్ స్కిన్‌లెస్	220

నెక్ కోడిగుడ్డు ధర (100)

విజయవాడ జోన్ రైతు ధర రూ.630





కొల్లు రవీంద్రకు మంత్రి పార్థసారథి పరామర్శ

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : సోదరుడి వియోగానికి గురైన మంత్రి కొల్లు రవీంద్రను రాష్ట్ర సమాచార, హౌసింగ్ శాఖా మంత్రి కె.పి. సారథి శనివారం పరామర్శించారు. గ్రంధాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రొండి కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.



తాళ్లపాలెం నీటి సంఘాల అధ్యక్షులను అభినందిస్తున్న గోపు సత్యనారాయణ



మంగళాపురం సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులను అభినందిస్తున్న కనపర్తి శ్రీనివాసరావు



ఘంటసాల నీటి సంఘ అధ్యక్షుడు భానుప్రకాష్, ఉపాధ్యక్షుడు రామకృష్ణప్రసాద్‌లను సత్కరిస్తున్న నేతలు

కూటమి ఐక్యతతో సాగునీటి సంఘాలు ఏకగ్రీవం

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మచిలీపట్నం పరిధిలోని 13 నీటి సంఘాల ఎన్నికల్లో 11 సంఘాలు టీడీపీ, 2 సంఘాల్లో జనసేన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. మంత్రి కొల్లు రవీంద్ర, జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండి రామకృష్ణ ఒప్పందం మేరకు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. గుండుపాలెం అధ్యక్షుడిగా తూమాటి వెంకయ్య, ఉపాధ్యక్షుడిగా తిరుమలశెట్టి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రుద్రవరం సంఘానికి దేవబోయిన ప్రసాద్, పుట్టి వెంకటేశ్వరరావు, ఎస్ఎన్ గొల్లపాలెంకు తాతా వీరవెంకట నాగమల్లేశ్వరరావు, రాజులపాటి శివాజీ, బందరు ఈస్ట్‌కు లోయ వెంకట శ్రీనివాస్, చిలకలపూడి పుష్పరాజ్, బందరు వెస్ట్‌కు వీరవల్లి సాం బశివరావు, పెనుమత్స సముద్రేణి, అరిసేపల్లికి చండిక ఉపేంద్రబాబు, మరీదు రఘు, బుద్దాలపాలెంకు కుంభం పెదరామస్వామి, పరసా శివకాంత్, పోతిరెడ్డిపాలెంకు సత్యశివనారాయణ (జనసేన), పరింకాయల ప్రభాకరరావు, తాళ్ళపాలెంకు కట్టా మురళీ కృష్ణారావు, గణపాబత్తుల ఎలీషారావు, చిన్నాపురానికి చలమలశెట్టి వెంకట రమణ (జనసేన), యార్లగడ్డ రుక్మేశ్వరరావు, కోనకు కేశన రమేష్, మాతగాని వెంకటన్న, పెదయాదరకు గాజుల శ్రీరాములు, కంచర్లపల్లి శ్రీవెంకట వరప్రసాదరావు, వాడపాలెంకు సీతారామయ్య, తెనాలి కుమారి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. తహసీల్దార్ మధుసూదనరావు రాంజీ స్కూల్ లో ఎన్నికల ప్రక్రియను పరిశీలించారు.



పోతన స్వామిని అభినందిస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

గూడూరు మండలంలో..

గూడూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలో శనివారం జరిగిన నీటి సంఘ ఎన్నికలలో కూటమి మద్దతు అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీడీపీకి నలుగురు, జనసేన పార్టీ తరపున ఇద్దరు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గూడూరు నీటి సంఘ అధ్యక్షుడిగా పోతన స్వామి, ఉపాధ్యక్షుడిగా గా వీరమల్లు శ్రీహరిబాబు, తరకటూరుకు ఎర్రపోతు అయ్యప్ప (జనసేన), దోనిపూడి సతీష్, కంచా కోడూరుకు కటకం నాగమల్లేశ్వరరావు, ముచ్చు వెంకట శ్రీనివాసరావు, మల్లవోలుకు బత్తిన వీరబాబు, పడవల నాగరాజు, కోకనారాయణపాలెంకు దాసరి ఉమా సాయిరామ్ (జనసేన), చిట్టిబొమ్మ నానిబాబు, ముక్కొల్లుకు వాకా శ్రీనివాసరావు, సమ్మెట నాగభూషణం చైర్మన్, వైస్‌చైర్మన్లుగా ఎన్నికయ్యారు. పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, కూటమి నాయకులు గోపీ నాగబాబు, ఎస్ఏ బేగ్, పోతన రామోజీ, శాయన సోమయ్య సిరివెళ్ళ శ్రీను, బాసంశెట్టి శ్రీను, పత్తిపాటి శ్రీను, పోతుల రాము, కాట్రగడ్డ సత్యనారాయణ, రత్నబాబు, కృష్ణ, సమ్మెట రాఘవప్రసాద్, కాట్రేడ్డి నాగమురళి, బొర్రా శ్రీను, పుప్పాల సురేష్, వాకా శ్రీను, తమ్మన శ్రీను, వై. ప్రసాద్, అయ్యప్ప, సలీమ్ తదితరులు అభినందించారు.

చల్లపల్లి మండలంలో..

చల్లపల్లి, డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి) : మండలంలో వక్కలగడ్డ, లక్ష్మీపురం, మంగళాపురం నీటిసంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. వక్కలగడ్డ అధ్యక్షుడిగా సీనియర్ టీడీపీ నాయకులు తొట్టెంపూడి రాధాకృష్ణ, ఉపాధ్యక్షురాలిగా పడమటి శ్రీరావమ్మ(జనసేన) ఎన్నికయ్యారు. లక్ష్మీపురం నీటి సంఘం అధ్యక్షుడిగా టీడీపీ సీనియర్ నేత గొరిపర్తి సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా జనసేనకు చెందిన రామిశెట్టి శివశంకరరావు ఎన్నికయ్యారు. మంగళాపురం నీటిసంఘం అధ్యక్షుడిగా జనసేన నేత నూకల నరేష్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా టీడీపీకి చెందిన శ్రీరామనేని రామకృష్ణ ఎన్నికయ్యారు. మంగళాపురంలో సీపీఐకి ఒక టీసీ డైరెక్టర్ లభించింది. టీడీపీ నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, యువనేత మండలి వెంకట్రామ్, మోపిదేవి జడ్పీటీసీ మెడబలిమి మల్లిఖార్జునరావు, నేతలు మోర్ల రాంబాబు, పైడిపాముల కృష్ణకుమారి, యార్లగడ్డ శ్రీనివాసరావు, కొల్లూరి వెంకటేశ్వరరావు, బొందలపాటి వీరబాబు, సూదాని నందగోపాల్ తదితరులు ఆయా నీటిసంఘాల అధ్యక్ష, కార్యదుర్శులు, డైరెక్టర్లను అభినందించారు.



నీటి సంఘాల అధ్యక్షులను సత్కరిస్తున్న కనపర్తి శ్రీనివాసరావు

అవనిగడ్డ మండలంలో..

అవనిగడ్డ రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మూడు సాగునీటి సంఘాలకు ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి. అశ్వారావుపాలెం సాగునీటి సంఘం అధ్యక్షుడిగా దాసినేని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా రేపల్లె వెంకటేశ్వరరావు, వేకనూరు నీటి సంఘం అధ్యక్షుడిగా భోగాది రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా నామన పద్మనాభం ఎన్నికయ్యారు. మోదుమూడి నీటి సంఘం అధ్యక్షుడిగా బచ్చు రఘునాథ ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా నాగమల్లేశ్వరరావు ఎన్నిక కాగా, అధికారులు వారికి ధృవీకరణ పత్రాలను అందజేశారు. విజేతలను నియోజకవర్గ పరిశీలకులు కనపర్తి శ్రీనివాసరావు, మండలి వెంకట్రామ్ తదితరులు అభినందించారు.

ఘంటసాల మండలంలో..

ఘంటసాల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలో ఆరు సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఆరు సాగునీటి సంఘాల్లో నాలుగు టీడీపీ, రెండు జనసేన పార్టీ సయోధ్య కుదుర్చుకున్నారు. అన్ని సంఘాలు ఏకగ్రీవమయ్యాయి మల్లాయిచిట్టూరు సాగునీటి సంఘ అధ్యక్షుడిగా అవుల వెంకట నరసయ్య ఉపాధ్యక్షుడిగా గోగినేని కోటేశ్వరరావు, లంకపల్లి సాగునీటి సంఘ అధ్యక్షులుగా పరిశె చలపతి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా బోనం చిన్నబాలరాజు, శ్రీకాకుళం సాగునీటి సంఘం అధ్యక్షుడిగా సుగ్గున రాంబాబు, ఉపాధ్యక్షుడిగా కోడి రాధాకృష్ణ, ఘంటసాల సాగునీటి సంఘం అధ్యక్షుడిగా అయినపూడి భానుప్రకాష్, ఉపాధ్యక్షుడిగా పర్వతనేని రామకృష్ణ ప్రసాద్, పాపవినాశనం అధ్యక్షుడిగా బోయిన నాగేంద్రరావు, ఉపాధ్యక్షుడిగా రాజులపాటి నాగమల్లేశ్వరరావు ఎన్నికయ్యారు. చిట్టూర్పు అధ్యక్షుడిగా దాసరి సతీష్ కుమార్, ఉపాధ్యక్షుడిగా వాసన దుర్గా ప్రసాద్ ఎన్నికయ్యారు. ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు అధికారులు ధృవీకరణ పత్రాలు అందజేశారు. మండల టీడీపీ అధ్యక్షుడుతుమ్మల చౌదరిబాబు, టీడీపీ నేతలు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, బండి పరాత్పరరావు, వేమూరి సాయి వెంకట రమణ, యార్లగడ్డ వీరభద్రరావు, గొర్రెపాటి వెంకట నరసింహారావు, వేమూరి రమేష్, కాకుమాని రంగారావు అధ్యక్షులను అభినందించి సత్కరించారు. శ్రీకాకుళం నీటి సంఘ అధ్యక్షుడు రాంబాబును సర్పంచ్ ముప్పనేని రవి ప్రసాద్, ఎంపీటీసీ సభ్యుడు తాడికొండ వెంకటేశ్వరరావు ఘనంగా సత్కరించారు.

మోపిదేవి మండలంలో..

మోపిదేవి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఐదు నీటి వినియోగదారుల సంఘాలు ఉండగా, మూడు టీడీపీ, రెండు జనసేన పార్టీలు కైవసం చేసుకున్నాయి. పెదకళ్లేపల్లి -1 నీటి వినియోగదారుల సంఘంల అధ్యక్షుడిగా టీడీపీకి చెందిన నిడమానూరి దిలీప్ కుమార్, ఉపాధ్యక్షుడిగా నాదెళ్ల రాజేష్ ఎన్నికయ్యారు. పెదకళ్లేపల్లి -2 నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా టీడీపీకి చెందిన గొర్రెపాటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా గోళ్ల రామారావు ఎన్నికయ్యారు. మోపిదేవి నీటి సంఘం అధ్యక్షుడిగా వేములపల్లి పిచ్చేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా చిట్టిమోతు యజ్ఞనారాయణ, కె.కొత్తపాలెం సంఘం అధ్యక్షుడిగా జనసేన పార్టీకి చెందిన మత్తి నాగమల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా మేకా శివ ప్రసాద్, ఉత్తర చిరువోలులంక అధ్యక్షుడిగా జనసేన పార్టీకి చెందిన భోగిరెడ్డి సాంబశివరావు, ఉపాధ్యక్షురాలి కోనేరు సౌమ్యలక్ష్మి ఎన్నికయ్యారు. ఎన్నికైన మెంబర్లు, అధ్యక్ష, ఉపాధ్యక్షులను ఆయా పార్టీల అధ్యక్షులు నడకుదుటి జనార్ధనరావు, పూషడపు రత్నగోపాల్, నాయకులు మెడబలిమి మల్లిఖార్జునరావు, రావి నాగేశ్వరరావు, కడవకొల్లు సీతారామాంజనేయులు, అరజా సాంబశివరావు, దుట్టా రవీంద్రనాథ్ ఠాగూర్, మత్తి వంశీకృష్ణ పూలమాలలతో సత్కరించారు. తహసీల్దార్ ఎం.శ్రీవిద్య ఎంపీడీవో స్వర్ణ భారతి పర్యవేక్షించారు.

నాగాయలంకలో ఎనిమిది ఏకగ్రీవం

నాగాయలంక, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తొమ్మిది సాగునీటి సంఘాలలో ఎనిమిదికి శనివారం ఎన్నికలు జరిగాయి. తలగడదీవి సంఘం ఎన్నికను వాయిదా వేశారు. మిగిలిన ఎనిమిది సంఘాలు ఏకగ్రీవమయ్యాయి. నంగేగడ్డకు అధ్యకుడడిగా బావిరెడ్డి రవీంద్ర, ఉపాధ్యక్షుడిగా కాట్రగడ్డ సాంబశివరావు, భావదేవరపల్లి సంఘం అధ్యక్షుడిగా బండ్రెడ్డి నీలాంబరరావు, ఉపాధ్యక్షుగాగా అర్జా రమేష్, కమ్మనమోలు అధ్యక్షుడిగా ఆలపర్తి సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడికూనపరెడ్డి రాజామణి, ఈలచెట్లదిబ్బ అధ్యక్షుడిగా అవనిగడ్డ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా కొక్కిలిగడ్డ సీతారామయ్య, ఏటిమొగ సంఘం అధ్యక్షుడిగా కొక్కిలిగడ్డ నరసింహారావు, ఉపాధ్యక్షుడిగా అనిమిశెట్టి పున్నయ్య. టి.కొత్తపాలెం అధ్యక్షుడిగా బండ్రెడ్డి నాగమల్లిఖార్జునరావు, ఉపాధ్యక్షుడిగా సజ్జా రాధాకృష్ణమూర్తి, పర్రచివర సంఘం అధ్యక్షుడిగా కారంకి కృష్ణ, ఉపాధ్యక్షుడిగా తమ్ము సోమయ్య, ఎదురుమొండి సంఘం అధ్యక్షుడిగా నాయుడు బాబురావు, ఉపాధ్యక్షుడిగా సైకం దేవదాస్ ఎన్నికయ్యారు. విజేతలను కూటమి నేతలు అభినందించారు.

కోడూరు మండలంలో..

కోడూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎనిమిది నీటి సంఘాలు ఉండగా, జనసేనకు మూడు, టీడీపీకి ఐదు ఏకగ్రీవం అయినట్లు తహసీల్దార్ శ్రీను నాయక్ తెలిపారు. వి.కొత్తపాలెం నీటి సంఘం అధ్యక్షుడిగా రేపల్లె రవీంద్రరావు, ఉపాధ్యక్షురాలిగా విస్సంశెట్టి అనిత, విశ్వనాథపల్లి నీటి సంఘం అధ్యక్షుడిగా చుండూరు శివనాగేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా గాడె భాస్కరరావు, సాలెంపాలెం నీటి సంఘం అధ్యక్షుడిగా బడే భావన్నారాయణ, ఉపాధ్యక్షుడిగా మోకా యానాది, కోడూరు -1 అధ్యక్షుడిగా బొలిశెట్టి వెంకటేష్, ఉపాధ్యక్షుడిగా అప్పికట్ల నరసింహారావు, కోడూరు-2 అధ్యక్షుడిగా గంజాల సుందరరావు, ఉపాధ్యక్షుడిగా బచ్చు పూర్ణచంద్రరావు, రామకృష్ణపురం అధ్యక్షుడిగా దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా అద్దంకి గోపాలరావు, ఉల్లిపాలెం సంఘం అధ్యక్షుడిగా ఇజ్జినేని శివాజీ, ఉపాధ్యక్షుడిగా బొలిశెట్టి వెంకట శ్రీనివాసరావు, మందపాకల అధ్యక్షుడిగా అప్పికట్ల రవీంద్రబాబు, ఉపాధ్యక్షుడిగా కడవకొల్లు శివపార్వతి ఎన్నికైనట్లు తహసీల్దార్ తెలిపారు.

బంటుమిల్లి మండలంలో..

బంటుమిల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పెదతుమ్మిడి నెం. 117 నీటి సంఘం అధ్యక్షుడిగా పుప్పాల శ్రీధర్, ముంజులూరు సంఘం అధ్యక్షుడిగా గుడిసేవ హనుమ ధనశ్రీరామమూర్తి, పెదతుమ్మిడి నెం.121 అధ్యక్షుడిగా కిరణ్‌కుమార్, అర్తమూరు నెం. 122 అధ్యక్షుడిగా కంఠమనేని మురళి, ముల్లపర్రు సంఘం అధ్యక్షుడిగా చింతా వెంకటేశ్వరరావు, బంటుమిల్లి సంఘం అధ్యక్షుడిగా బడుగు వెంకటేశ్వరరావు, మల్లేశ్వరం సంఘం అధ్యక్షుడిగా బొర్రా కాశీ విశ్వేశ్వరరావు, మణిమేశ్వరం నెం. 126 సంఘం అధ్యక్షుడిగా వేమనమంద కేశవరాజు ఎన్నికయ్యారు.

కృత్తివెన్ను మండలంలో..

కృత్తివెన్ను, నవంబరు 21 (ఆంధ్రజ్యోతి): మండలంలో ఎనిమిది స్థానాల్లో ఎన్నికలు ఏకగ్రీవమయ్యాయి. ఐదు స్థానాల్లో టీడీపీ, మూడు స్థానాల్లో జనసేన అభ్యర్థులు చైర్మన్లుగా ఎన్నికయ్యారు. కృత్తివెన్నుకు నీటి టీడీపీ అభ్యర్థి నెక్కంటి భాస్కరరావు, కొమాళ్ళపూడికి టీడీపీ అభ్యర్థి కూనసాని శ్రీనివాసరావు, గరిశపూడికి టీడీపీ అభ్యర్థి బొర్రా ఏడుకొండలు, చినపాండ్రాక కు టీడీపీ అభ్యర్థి పడవల రామకృష్ణ, లక్ష్మీపురానికి టీడీపీ అభ్యర్థి బొడ్డు ఏసుబాబు, చంద్రాలకు జనసేన అభ్యర్థి యాళ్ళ రాజబాబు, మునిపెడకు జనసేన అభ్యర్థి తోట విజయలక్ష్మీ, నీలిపూడికి జనసేన అభ్యర్థి పాశం మనోజ్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నీటి సంఘాల చైర్మన్లను ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్ కూటమి నేతలు అభినందించారు. డీసీ చైర్మన్‌గా నెక్కంటి భాస్కరరావు పేరు వినిపిస్తోంది.



పెదకళ్లేపల్లి -1 నీటి సంఘం



రామకృష్ణాపురం సంఘం ..



టి.కొత్తపాలెం..

ప్రతి ఒక్కరూ విద్యుత్‌ను పొదుపు చేయాలి

చల్లపల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ విద్యుత్‌ను పొదుపు చేయాలని డీఈఈ పులి శివనాగేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా శనివారం విద్యుత్ పొదుపుపై చల్లపల్లిలో ర్యాలీ నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో డీఈఈ మాట్లాడుతూ, విద్యుత్ పొదుపులో భాగంగా స్టార్ రేటింగ్ గృహోపకరణాలు ఉపయోగించాలన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో సోలార్ ఎనర్జీ ప్యానల్స్‌ను ఏర్పాటు చేసుకుని ఇంధన పొదుపుతోపాటు రోజువారీ అవసరాలకు విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. చల్లపల్లి ఏఈవో ఎం.పాండురంగారావు, చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల ఏఈలు నాగమల్లేశ్వరరావు, పాండురంగారావు, రవికుమార్‌లతోపాటు లైన్ ఇన్స్‌పెక్టర్‌లు, లైన్‌మెన్‌లు, జేఎల్ఎంలు, ఏఎల్ఎంలు, షిఫ్ట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.



విశ్వభారతిలో సెమీక్రిస్మస్

పెడన, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పట్టణంలోని విశ్వభారతి హైస్కూల్‌లో శనివారం సెమీ క్రిస్మస్ వైభవంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా పాస్టర్ బి. జయరాజు, బి. శ్యామ్‌ప్రసాద్ హాజరయ్యారు. క్రీస్తు జననాన్ని గుర్తుకు తెస్తూ చిన్నారులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు, ఆలపించిన భక్తిగీతాలు ఆకట్టుకున్నాయి. హైస్కూల్ ప్రిన్సిపాల్ అనుమకొండ గౌరీప్రసాద్ పర్యవేక్షణలో జరిగిన వేడుకల్లో సతీష్‌కుమార్, కృష్ణప్రసాద్, మధు తదితరులు పాల్గొన్నారు.

మామిడిఆకులు కోస్తూ జారిపడి యువకుడి మృతి

పెడన, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : చేవేంద్రలో గాజుల లక్ష్మీనాగరాజు (32) తన స్నేహితుడి వివాహం సందర్భంగా మామిడాకులు కోస్తూ ప్రమాదవశాత్తూ చెట్టుపై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఏఎస్సై సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



వైభవంగా రాజగోపుర, శిఖర ప్రతిష్ఠ

గూడూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : గూడూర వేంకటాచల స్వామి దేవస్థానంలో శనివారం రాజగోపుర శిఖర, గోదా లక్ష్మీ విగ్రహ ప్రతిష్ఠా కార్యక్రమాలు అత్యంత వైభవంగా జరిగాయి. తిమ్మరాజు కృష్ణకాంత్, విజయదుర్గ దంపతులు శ్రీ గోదా అమ్మవారు, రాజగోపుర శిఖర ప్రతిష్ఠ నిర్వహించారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, టీడీపీ, జనసేన నాయకులు పోతన స్వామి, పోతన రామోజీ, తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి ఎస్ఏ బేగ్, గూడూరు ఎంపీపీ సంగా మధుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు. అన్నసమారాధన జరిగింది. ఆలయ ఈవో తిక్కిశెట్టి వీర వెంకట మోహనరావు పర్యవేక్షించారు.

సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠ



చల్లపల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : పాగోలు కైవల్యాశ్రమంలో సుబ్రహ్మణ్యస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం శనివారం వైభవంగా జరిగింది. ప్రతిష్ఠ అనంతరం పూర్ణాహుతి, అవభృదం, ఆశీర్వచనంతదితర కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. ఆశ్రమ వ్యవస్థాపకులు మేకా బంగారుబాబు దంపతులు, విద్యాసాగర్ గురూజీ దంపతులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

జిల్లా కోర్టుకు వాటర్ ప్యూరిఫయర్

మచిలీపట్నం టౌన్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : జిల్లా కోర్టులోని న్యాయ సేవాధికార సంస్థ విభాగానికి యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా వాటర్ ప్యూరి ఫయర్‌ను అందజేసింది. జిల్లా న్యాయాధికారి అరుణసారిక, న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ న్యాయాధికారి కె.వి. రామకృష్ణయ్య, యూనియన్ బ్యాంకు రీజినల్ మేనేజర్ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌కు విశేష స్పందన

అవనిగడ్డ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అవనిగడ్డలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది. సీనియర్ సివిల్ జడ్జి బాబూ నాయక్, ప్రిన్సిపల్ జూనియర్ జడ్జి గోపినాథ్ ఆధ్వర్యంలో జరిగిన లోక్ అదాలత్‌లో తొమ్మిది సివిల్ కేసులు, 102 క్రిమినల్ కేసులతో మొత్తం 260 కేసులను పరిష్కరించారు. కక్షిదారులకు సెటిల్‌మెంట్ మొత్తంగా 61.68 లక్షలు అందజేశారు. న్యాయమూర్తులు బాబూ నాయక్, గోపినాథ్‌లు మాట్లాడుతూ రాజీ పడదగ్గ కేసుల విషయంలో పట్టుదలకు పోకుండా రాజీ చేసుకోవాలని సూచించారు. అవనిగడ్డ బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అగ్నిబాధితుడికి రెడ్‌క్రాస్ సాయం

కోడూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అగ్ని ప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన ఆకురాతి సాంబయ్యకు మండల ఇండియన్ రెడ్‌క్రాస్ శాఖ సభ్యులు చేయూతనందించారు. మచిలీపట్నం రెడ్‌క్రాస్ సొసైటీ అందించిన గృహోపకరణాలు, కోడూరు మండల శాఖ చైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు సౌజన్యంతో 25 కేజీల బియ్యం, కూరగాయలు అందించారు. మండల శాఖ వైస్ చైర్మన్ తోట శ్రీనివాసరావు, శాఖ సభ్యులు కొండవీటి సురేష్, రేపల్లె యోగ ప్రకాష్, మోపిదేవి జ్యోతి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

మాలల మహా గర్జన విజయవంతం చేయండి

అవనిగడ్డ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ తీర్పులను నిరసిస్తూ భారత రాజ్యాంగ రిజర్వేషన్ల పరిరక్షణకు అఖిల భారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15న నిర్వహించ తలపెట్టిన హలో మాల, చలో గుంటూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నియోజకవర్గ దళిత సంఘాల నేతలతో జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. నియోజకవర్గ జేఏసీ నేతలు లింగం అనిల్, మెరుగు రణధీర్, గోరుముచ్చు రాకేష్, బొంతు ప్రకాష్, మద్దాల ధర్మారావు, దోవారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. **మచిలీపట్నం టౌన్** : గుంటూరులో మాలమహా గర్జనకు తరలిరావాలని ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రా సునీల్‌కుమార్ కోరారు. సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. డా. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మిడి విజయకుమార్ పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు	
అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	112, 120, 131
చికెన్ విత్ స్కిన్	210
చికెన్ స్కిన్‌లెస్	220
నెక్ కోడిగుడ్డు ధర (100)	
విజయవాడ జోన్ రైతు ధర రూ.630	

పరిస్థితిలో మార్పు రాకుంటే చర్యలు : ఎమ్మెల్యే వెనిగండ్ల హెచ్చరిక

గుడివాడ, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి) : ప్రధాన రహదారుల వెంబడి ఇష్టం వచ్చినట్లు చెత్తను వేస్తున్నారని, పలు మార్లు హెచ్చరించినా, పరిస్థితిలో మార్పు రావడం లేదని, మార్పు రాకుంటే చర్యలు తప్పవని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము హెచ్చరించారు. ్ం పట్టణంలోని పలు ప్రాంతాల్లో ద్విచక్రవాహనంపై శనివారం ఆయన పర్యటించారు. బస్టాండ్ సెంటర్, ఆటో స్టాండ్, కార్ల స్టాండ్ వద్ద అపరిశుభ్ర వాతావరణం ఉండటంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పర్యటనలో కలిసిన విద్యార్థులతో ముచ్చటించి బాగా చదువుకోవాలని సూచించారు. ఆయన వెంట టీడీపీ నాయకులు చేకూరు జగన్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.







ధ్రువీకరణ పత్రాలు అందుకుంటున్న నూతక్కి కుటుంబరావు(శేరీగొల్వేపల్లి), లింగమనేని వీరబసవయ (వలివర్తిపాడు), చలసాని శ్రీధర్ (రామన్నపూడి), చలమలశెట్టి ఉమామహేశ్వరి(మోటూరు), నీలిపాల శేషుబాబు (తట్టివర్రు)



మొవ్వలో ఎన్నికైన అధ్యక్ష, ఉపాధ్యక్షులకు ధ్రువీకరణ పత్రాలు అందిస్తున్న ఎన్నికల అధికారి మస్తాన్

కూటమి ఐక్యతతో సాగునీటి సంఘాలు ఏకగ్రీవం

గుడివాడ రూరల్, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : గుడివాడ మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా, ప్రశాంతంగా జరిగాయి. కూటమి అభ్యర్థులు ఊహించిన విధంగా అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. శేరీగొల్వేపల్లి సాగునీటి సంఘం అధ్యక్షుడిగా నూతక్కి కుటుంబరావు, వలివర్తిపాడు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా లింగమనేని వీరబసవయ్య, మోటూరు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా చలమలశెట్టి ఉమామహేశ్వరరావు (జనసేన పార్టీ), రామన్నపూడి సాగునీటి సంఘం అధ్యక్షుడిగా చలసాని శ్రీధర్, తట్టివర్రు సాగునీటి సంఘం అధ్యక్షుడిగా నీలిపాల శేషుబాబు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండలంలో ఐదు సాగునీటి సంఘాల ఎన్నికలు జరుగగా, నాలుగు తెలుగుదేశం, ఒకటి జనసేన పార్టీ అభ్యర్థికి ఏకగ్రీవమయ్యాయి. డైరెక్టర్లు అందరూ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన వారికి కూటమి నేతలు అభినందనలు తెలిపారు

మొవ్వ మండలంలో ...

కూచిపూడి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మొవ్వ మండలంలో శనివారం నిర్వహించిన సాగునీటి సంఘాల ఎన్నికల్లో 10 సంఘాలకు గానూ 10 ఏకగ్రీవమయ్యాయి. అన్ని స్థానాల్లోనూ కూటమి నేతలు విజయం సాధించారు. బార్లపూడి సంఘానికి అధ్యక్షుడిగా తాతినేని పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షుడిగా కోలాపల్లి వీర నాగేశ్వరరావు, మొవ్వ సంఘానికి అధ్యక్షుడిగా మండవ వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా జన్ను శ్రీనివాసరావు, భట్లపెనుమర్రు సంఘానికి అధ్యక్షుడిగా చలసాని శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా ద్రోణావల్లి రాజారావు, పెడసనగల్లు సంఘానికి అధ్యక్షుడిగా యద్దనపూడి రాగశేఖర్, ఉపాధ్యక్షుడిగా రాజులపాటి వెంకట నాంచారయ్య, పెదముత్తేవి సంఘానికి అధ్యక్షుడిగా అవిర్నేని చంద్రశేఖర్‌రావు, ఉపాధ్యక్షుడిగా అయినంపూడి ప్రవీణ్, కోసూరు సంఘానికి అధ్యక్షుడిగా మేకా గోపాలకృష్ణ, ఉపాధ్యక్షుడిగా కొలుసు దశరథ రామయ్య అయ్యంకి సంఘానికి అధ్యక్షుడిగా మాదాల అనిల్, ఉపాధ్యక్షుడిగా వీరంకి శ్రీనివాసరావు, మంత్రిపాలెం సంఘానికి అధ్యక్షుడిగా వేమూరి రజనీకాంత్, ఉపాధ్యక్షుడిగా కొండిశెట్టి వెంకట సుబ్బారావు, కాజ సంఘానికి అధ్యక్షుడిగా తాతా నారాయణరావు, ఉపాధ్యక్షుడిగా మట్టా వెంకటేశ్వరరావు, నిడుమోలు సంఘానికి అధ్యక్షుడిగా జొన్నలగడ్డ రాజేంద్ర ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా వేము ఆంజనేయులు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కె.మస్తాన్ తెలిపారు. ఎన్నికైన అభ్యర్థులకు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.



పెంటయ్య సురేష్ ఉమామహేశ్వర్ రెడ్డి రాకేష్

నందివాడ మండలంలో..

నందివాడ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలో 12 నీటి సంఘాలు ఏకగ్రీవమయ్యాయని డిప్యూటీ తహసీల్దార్ మల్లిక తెలిపారు. జనార్థనపురం అధ్యక్షుడిగా సరిపల్లి ఉమామహేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా కొండపల్లి శ్రీనివాసరెడ్డి, అరిపిరాల అధ్యక్షుడిగా యార్లగడ్డ రవి, ఉపాధ్యక్షుడిగా వనుకూరి శివ పండరినాథ్, నందివాడ నీటి సంఘ అధ్యక్షుడిగా నంబూరి రాకేష్, ఉపాధ్యక్షుడిగా ఎరుకపాటి విజయకుమార్, తమిరిశ అధ్యక్షుడిగా మద్దాల కరుణాకర్‌రావు, ఉపాధ్యక్షుడిగా నెరుసు సాంబశివరావు, దండిగానపూడి అధ్యక్షుడిగా బొమ్మనబోయిన ఏసుబాబు, ఉపాధ్యక్షుడిగా బత్రాజు సీతారామయ్య, ఇలపర్రు అధ్యక్షుడిగా పమిటి పెంటయ్య, ఉపాధ్యక్షుడిగా పూజారి లక్ష్మీ ప్రసాద్, కుదరవల్లి అధ్యక్షుడిగా తాడిపర్తి సురేష్, ఉపాధ్యక్షుడిగా జాన్ సుబ్బారావు ఎన్నికయ్యారు. మండల టీడీపీ అధ్యక్షుడు దానేటి సన్యాసినారావు, వెంకట రంగారావు, సురేష్, చాట్రగడ్డ రవి, సాల్మన్, సోమరాజు, ఇస్సాకు, బొర్రా సత్యనారాయణ , ఉప్పల వెంకటేశ్వరరావు, తమ్మారెడ్డి శ్రీనివాసరావు, ప్రభాకర్ రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కరుణాకర్‌రావు ఏసుబాబు యార్లగడ్డ రవి



నిమ్మకూరు సాగు నీటి సంఘం అధ్యక్షుడు వల్లూరి గణేష్‌కు ధ్రువీకరణపత్రం అందజేస్తున్న తహసీల్దార్

పామర్రు మండలంలో..

పామర్రు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలో సాగునీటి సంఘాల ఎన్నికలకు ప్రతిపక్ష పార్టీలు దూరంగా ఉండటంతో ఏకగ్రీవంగా జరిగాయి. మండల వ్యాప్తంగా మొత్తం 10 నీటిసంఘాలు ఏకగ్రీవమైనట్లు తహసీల్దార్ గూడపాటి రవికాంత్ తెలిపారు. కనుమూరు సంఘం అధ్యక్షుడిగా పసుమర్తి కిరణ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా మంగినేని పిచ్చేశ్వరరావు, పెదమద్దాలి సంఘం అధ్యక్షుడిగా కొల్లిపర దుర్గా శ్యామ్‌సుందర్, ఉపాధ్యక్షుడిగా జొన్నలగడ్డ నాగేశ్వరరావు, కురుమద్దాలి అధ్యక్షుడిగా కొసరాజు వేంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా బోలెం పాపారావు, కోమరవోలు సంఘం అధ్యక్షుడిగా వల్లభనేనిశ్యామ్ సుందర వర ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా తాడిశెట్టి మధుశేఖర్, జమీగొల్వేపల్లి అధ్యక్షుడిగా వల్లభనేని వెంకటరత్నం, ఉపాధ్యక్షుడిగా కాకొల్లు భాస్కరావు, పసుమర్రు సంఘం అధ్యక్షుడిగా సూరపనేని రామకృష్ణప్రసాద్, ఉపాధ్యక్షుడిగా సోమగాని గౌతమేశ్వరరావు, పామర్రు సంఘః అధ్యక్షుడి వీరంకి వేంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా గాజుల నాగరాజు, జుఝవరం అధ్యక్షుడిగా వీరంకి సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా పంది రామకృష్ణ, నిమ్మకూరు అధ్యక్షుడిగా వల్లూరిపల్లి గణేష్, ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ మజీద్, ఎలకుర్రు సంఘం అధ్యక్షుడిగా సురావరపు శ్రీకృష్ణాంజనేయులు, ఉపాధ్యక్షుడిగా బాస నాంచారయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



ధ్రువీకరణ పత్రం అందుకుంటున్న వెంట్రప్రగడ నీటి సంఘం అధ్యక్షుడు కూచిపూడి శ్రీనివాసరావు (శ్రీను)

పెదపారుపూడి మండలంలో..

పెదపారుపూడి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): సాగునీటి సంఘాల ఎన్నిక ఏకగ్రీవంగా జరిగినట్లు మండల టీడీపీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, టీడీపీ సీనియర్ నేత సూరపనేని వెంకట సత్యనారాయణ తెలిపారు. పెదపారుపూడి నీటి సంఘం అధ్యక్షుడిగా కాగిత లక్ష్మీనారాయణ, భూషణగుళ్ల నీటి సంఘం అధ్యక్షుడిగా చలసాని నవీన్ చౌదరి, వెంట్రప్రగడ నీటి సంఘం అధ్యక్షుడిగా కూచిపూడి శ్రీనివాసరావు (శ్రీను), దోసపాడు నీటి సంఘం అధ్యక్షుడిగా గుండపనేని శ్రీనివాసరావు (స్వామి), మోపర్రు నీటి సంఘం అధ్యక్షుడి ఉజ్జినేని చంద్రశేఖర్‌రావు (బుజ్జి), యలమర్రు నీటి సంఘం అధ్యక్షుడిగా చెరుకూరి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.

పెనమకూరు, వల్లూరుపాలెం ఏకగ్రీవం

తోట్లవల్లూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలో శనివారం జరిగిన నీటి వినియోగదారుల సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. పెనమకూరు నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా రామినేని వెంకట రామారావు(కుమ్మమూరు), ఉపాధ్యక్షుడిగా డొక్కు వీర శివ శ్రీనివాసరావు, సభ్యులుగా సూరపనేని రామారావు, జొన్నల జగన్మోహన్‌రెడ్డి, వేములపల్లి రామకృష్ణ, పిల్లి సాంబశివరావు, వల్లూరుపాలెం నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షుడిగా కాట్రగడ్డ రవీంద్రబాబు(వల్లూరుపాలెం), ఉపాధ్యక్షుడిగా చాగంటి బసివిరెడ్డి, సభ్యులుగా భీమవరపు కోటిరెడ్డి, జంగా శివరామకృష్ణారెడ్డి, బడుగు రామారావు, అరవపల్లి సురేష్‌బాబు ఏకగ్రీవంగా ఎన్నికయినట్టు తహసీల్దార్ ఎం.కుసుమకుమారి తెలిపారు.



ఆర్.వి.రామారావు రవీంద్రబాబు



డోకిపర్రు..



వడ్లమన్నాడు..

గుడ్లవల్లేరులో..

గుడ్లవల్లేరు, డిసెంబరు, 14 (ఆంధ్రజ్యోతి) : మండలంలో శనివారం ఎనిమిది సాగునీటి వినియోగ సంఘాల ఎన్నిక ఏకగ్రీవమైంది. విన్నకోట నెం.102 అధ్యక్షుడిగా పాలేటి నాగవెంకట శివ నాగాంజనేయులు, ఉపాధ్యక్షుడిగా వల్లభనేని రవీంద్ర, విన్నకోట నెం. 69 అధ్యక్షుడిడిగా అడుసుమిల్లి సీతారాంప్రసాద్, ఉపాధ్యక్షుడి కూనపరెడ్డి నాగరాజు, అంగలూరు నెం. 102 సంఘం అధ్యక్షుడిగా బొర్రా మల్లేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా చాపరాల సుధాకర్, పెంజంద్ర నెం.100 అధ్యక్షుడిగా బొప్పన సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యక్షుడిగా కాసరనేని ప్రసాదరావు, కౌతవరం నెం.109 అధ్యక్షుడిగా వడ్లమూడి దేశపతి, ఉపాధ్యక్షుడిగా అబ్దుల్ వారీస్, కౌతవరం నెం.106 అధ్యక్షుడిగా పరసా పోతురాజు, ఉపాధ్యక్షుడిగా సమ్మెట సుబ్రహ్మణ్యేశ్వరరావు, వడ్లమన్నాడు నెం.107 అధ్యక్షుడిగా పామర్తి శ్రీరామమూర్తి, ఉపాధ్యక్షుడిగా పామర్తి సీతారామయ్య, డోకిపర్రు 104 సంఘం అధ్యక్షుడిగా వీరమాచనేని నాగజయరాం, ఉపాధ్యక్షుడిగా వేములపల్లి వెంకట నారాయణ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తహసీల్దార్ తెలిపారు.



అంగలూరు నీటి సంఘం..

ఈఎస్ఐ, పీఎఫ్ సొమ్ము జమచేయాలని సఫాయి కార్మికుల ధర్నా

గుడివాడ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : తమ నుంచి వసూలు చేసిన పీఎఫ్, ఈఎస్ఐ సొమ్ము కాంట్రాక్టర్ వద్ద వసూలు చేయాలని డిమాండ్ చేస్తూ ఏరియా ప్రభుత్వాసుపత్రి వద్ద ఏఐటీయూసీ అనుబంధ మెడికల్ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ సఫాయి కార్మికులు నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల కాంట్రాక్టు కార్మికుల నుంచి పీఎఫ్, ఈఎస్ఐ వసూలు చేసి జమ చేయలేదన్నారు. కార్మికులు వడ్డాది రమణమ్మ, ఉమూరి విజయలక్ష్మీ, వేల్పుల ధనలక్ష్మీ, కె.కోటేశ్వరమ్మ, రాజేశ్వరీ, నాగాంజనేయులు, సుబ్బమ్మ, మాతంగి మేరిమ్మ, తేరేజమ్మ, మణిమ్మ, చింతలమ్మ, ఆలింబీ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

చలో గుంటూరుకు తరలిరండి

గుడివాడ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఈనెల 15వ తేదీ ఆదివారం గుంటూరులో జరుగు అఖిల భారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పొంగులేటి జయరాజు కోరారు. పాత మున్సిపల్ కార్యాలయం వద్ద వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సభకు మాలలు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయాలని పొంగులేటి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు పంతగాని సురేష్, తంటేపూడి అనీల్, సాదే విజయకుమార్, దారం కరుణాకర్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



విజేతలతో ఎమ్మెల్యే వెనిగండ్ల, యలవర్తి, బూరగడ్డ తదితరులు

క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యం

గుడివాడ, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి) : రా క్రీడాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. ఎన్టీఆర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి మాస్టర్స్ అథ్లెటిక్ పోటీలను ఆయన ప్రారంభించారు. షాట్‌పుట్ విసిరి క్రీడల పట్ల తనకున్న ఆసక్తిని వెల్లడించారు. స్టేడియం కమిటీ వైస్ ఛైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు కిలారపు రంగప్రసాద్, జనసేన ఇన్‌చార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, ఇండియా మాస్టర్స్ అథ్లెటిక్స్ రాష్ట్ర అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.వి ప్రసాద్, ఆర్గనైజర్లు అప్పలస్వామి, చౌదరి, టిడిపి నాయకులు జగన్మోహనరావు, వివిధ జిల్లాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్నారు.



అంతర్జాతీయ మ్యాథ్స్ ఒలింపియాడ్‌కు డా.కెకెఆర్స్ విద్యార్థులు

గుడివాడ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : విజయవాడలో నిర్వహించిన రీజనల్ మేథమేటిక్స్ ఒలింపియాడ్ లో డా.కెకెఆర్స్ గౌతమ్ విద్యార్థులు ప్రతిభను చాటి అంతర్జాతీయ మాథ్స్ ఒలింపియాడ్‌కు అర్హత సాధించినట్లు పాఠశాల ప్యాక్ట్ ప్రిన్సిపాల్ యం.రామిరెడ్డి తెలిపారు. శనివారం పాఠశాల ఆవరణలో విద్యార్థులను అభినందించారు. సి.హెచ్ ఉజ్వలరామ్, పి.నవదీప్, వి.వి కౌశిక్‌రెడ్డి, పి.బిందుమాధవి, కె.సీహాల్‌రెడ్డి, బి.కీర్తన్‌రెడ్డి, డి.రిషితారెడ్డి, కె.ప్రేమ్‌చంద్, బి.గురుదీపక్‌రెడ్డిలను పాఠశాల ప్రిన్సిపాల్స్ యమ్.సత్యారామ్, పి.లక్ష్మీప్రసాద్, కె.జ్యోతి, ప్రశాంతి, ఉపాధ్యాయులు అభినందించారు.

వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నాలుగు బెంచీల వితరణ

గుడివాడ, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి) : గుడివాడ వెలమ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కఠారి సుబ్బయ్య మున్సిపల్ చేపల మార్కెట్, ఏరియా ప్రభుత్వాసుపత్రికి నాలుగు బెంచీలను శనివారం అందించారు. సంఘం గౌరవాధ్యక్షులు డా.గోర్జి సత్యనారాయణ, ఆసుపత్రి ఆర్.ఎం.వో కృష్ణదొర, సంఘ కార్యదర్శి గుల్లిపల్లి ప్రభాకరరావు, కోశాధికారి వర్రే శ్రీనివాస్, ఉపాధ్యక్షులు సుబ్బాన రంగారావు, మడక ప్రసాద్, పెద్ద శివాలయం మాజీ ఛైర్మన్ పంచకర్ల వెంకట్, నందివాడ మండల వైస్ ఎం.పి.పి పూడి సుధాకర్, నాయకులు రమేష్, సత్యనారాయన, బ్రహ్మాజీ, రామానాయుడు, రంగా తదితరులు పాల్గొన్నారు.

శ్రీలక్ష్మీగణపతి హోమం 18న

గుడివాడ, డిసెంబరు14 (ఆంధ్రజ్యోతి) : విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 18వ తేదీన సంకటహర చతుర్థి సందర్భంగా శ్రీలక్ష్మీ గణపతి హోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హోమంలో పాల్గొనే భక్తులు రూ.516/-ల- చెల్లించి తమ గోత్రనామాలను నమోదు చేయించుకోవాలని సూచించారు.

ఏకశిల నాట్య స్థూపం ప్రతిష్ట

కూచిపూడి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): నాట్యక్షేత్రమైన కూచిపూడిలో శనివారం 50 అడుగుల ఏకశిల నాట్య స్థూపాన్ని వేద పండితుల మంత్రోచ్చరణల నడుమ ప్రతిష్ఠించారు. ఈ నెల 27 నుంచి 29 వరకు మూడు రోజులపాటు నిర్వహించే కూచిపూడి పతాక స్వర్ణోత్సవ వేడుకల్లో ఈ స్థూపాన్ని ఆవిష్కరించనున్నారు. ఉత్సవ కమిటీ కన్వీనర్ వేదాంతం వెంకట నాగ చలపతిరావు, ప్రముఖ నాట్యాచార్యులు డాక్టర్ వేదాంతం రాధేశ్యామ్, చింతా రవిబాలకృష్ణ, కావూరి భానుమూర్తి, పలువురు కళాకారులు, గ్రామస్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ గణపతి హోమాన్ని నిర్వహించారు.

లోక్ అదాలత్‌లో 213 కేసుల పరిష్కారం

కూచిపూడి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): మొవ్వ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ ద్వారా 213 కేసులను న్యాయమూర్తి రాజన్ ఉదయ ప్రకాష్ పరిష్కరించారు. చల్లపల్లి, ఘంటసాల స్టేషన్ పరిధిలో 140 కేసులు, కూచిపూడి పోలీస్ స్టేషన్ పరిధిలో 37, మొవ్వ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 36 కేసులకు రాజీ కుదిర్చారు. న్యాయవాదులు గొరిపర్తి శ్రీనివాసరావు, మారెం సరస్వతీ, ఆయా స్టేషన్ల ఎస్సై సిబ్బంది, కక్షిదారులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రాల సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలి

పామర్రు,డిసెంబరు 14(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వానికి మచ్చ రాకుండా పూర్తి అప్రమత్తంగా వ్యవహరిస్తూ రైతులకు సేవలందించి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని రైతు సేవా కేంద్రాల సిబ్బందికి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా సూచించారు. రైతులనుంచి ధాన్యం సేకరిస్తున్న విధానాలు, ధాన్యం తేమశాతం, తరుగు విషయంలో రైతు సేవా కేంద్రాల సిబ్బంది ఇబ్బందులకు గురిచేస్తున్నట్లు ఫిర్యాదులొస్తున్నాయన్నారు. రైతులుదళారుల మాటలకు మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటుచేసిన దాన్యం కోనుగోలు కేంద్రాల్లోనే తమదాన్యం అమ్ముకోవాలని రైతుల్ని కోరారు.

శ్రీరామ నామ ఏకాహం

తోట్లవల్లూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : వల్లూరుపాలెంలో నమశ్శివాయ సత్సంగ్ అధ్యక్షుడు ఎంఎస్ ఎన్ మల్లేశ్వరరావు గృహం వద్ద మార్గశిర మాస పౌర్ణమి సందర్భంగా శనివారం ఉదయం 5 గంటలకు శ్రీరామ నామ ఏకాహం ప్రారంభమయింది. ఆదివారం ఉదయం 5 గంటల వరకు ఏకధాటిగా జరుగుతుందని మల్లేశ్వరరావు తెలిపారు. రాచపూడి శ్రీనివాస ఆనంద పద్మనాభ శర్మ పర్యవేక్షణలో జరిగింది. గ్రామంలోని భక్తులు పాల్గొన్నారు.



సెమీ క్రిస్మస్ వేడుకల్లో కుమార్‌రాజా

పామర్రు, డిసెంబరు14(ఆంధ్రజ్యోతి): క్రీస్తుబోధనలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందింపజేస్తాయని పామర్రు ఎమ్మెల్యే వర్లకుమార్‌రాజా అన్నారు. చాట్లవానిపురంలో జరిగిన సెమిక్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సెమిక్రిస్మస్ ఆవశ్యకతను జనులకు వివరించి కేక్‌ను కట్‌చేసి అందరికి పంచారు. అనంతం ఎమ్మెల్యే రాజాని నిర్వహకులు దుశ్శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు.

విద్యుత్‌ను పొదుపు చేయాలి

చల్లపల్లి, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరూ విద్యుత్‌ను పొదుపు చేయాలని డీఈఈ పులి శివనాగేశ్వరరావు పేర్కొన్నారు. జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా శనివారం విద్యుత్ పొదుపుపై చల్లపల్లిలో ర్యాలీ నిర్వహించారు. అవగాహన కార్యక్రమంలో డీఈఈ మాట్లాడుతూ, విద్యుత్ పొదుపులో భాగంగా స్టార్ రేటింగ్ గృహోపకరణాలు ఉపయోగించాలన్నారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకంలో సోలార్ ఎనర్జీ ప్యానల్స్‌ను ఏర్పాటు చేసుకుని ఇంధన పొదుపుతోపాటు రోజువారీ అవసరాలకు విద్యుత్‌ను ఉత్పత్తి చేసుకోవచ్చని తెలిపారు. చల్లపల్లి ఏఈవో ఎం.పాండురంగారావు, చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల ఏఈలు నాగమల్లేశ్వరరావు, పాండురంగారావు, రవికుమార్ లతోపాటు లైన్ ఇన్‌స్పెక్టర్లు, లైన్‌మెన్లు, జేఎల్ఎంలు, ఏఎల్ఎంలు, షిఫ్ట్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

మాలల మహా గర్జన విజయవంతం చేయండి

అవనిగడ్డ, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ, క్రిమిలేయర్ తీర్పులను నిరసిస్తూ భారత రాజ్యాంగ రిజర్వేషన్ల పరిరక్షణకు అఖిల భారత మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈనెల 15న నిర్వహించ తలపెట్టిన హలో మాల, చలో గుంటూరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నియోజకవర్గ దళిత సంఘాల నేతలతో జిల్లా మాలమహానాడు అధ్యక్షులు దోవా గోవర్ధన్ ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. నియోజకవర్గ జేఏసీ నేతలు లింగం అనిల్, మెరుగు రణధీర్, గోరుముచ్చు రాకేష్, బొంతు ప్రకాష్, మద్దాల ధర్మారావు, దోవారి నాగరాజు తదితరులు పాల్గొన్నారు. మచిలీపట్నం టౌన్ : గుంటూరులో మాలమహా గర్జనకు తరలిరావాలని ఎస్సీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కర్రా సునీల్‌కుమార్ కోరారు. సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రదర్శన జరిగింది. డా. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మిడి విజయకుమార్ పాల్గొన్నారు.

మామిడి ఆకులు కోస్తూ జారిపడి యువకుడి మృతి

పెడన, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : చేవేంద్రలో గాజుల లక్ష్మీనాగరాజు (32) తన స్నేహితుడి వివాహం సందర్భంగా మామిడాకులు కోస్తూ ప్రమాదవశాత్తూ చెట్టుపై నుంచి కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. మచిలీపట్నం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. ఏఎస్సై సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అగ్నిబాధితుడికి రెడ్‌క్రాస్ సాయం

కోడూరు, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి): అగ్నిప్రమాదంలో సర్వస్వం కోల్పోయిన ఆకురాతి సాంబయ్యకు మండల ఇండియన్ రెడ్‌క్రాస్ శాఖ సభ్యులు చేయూతనందించారు. మచిలీపట్నం రెడ్‌క్రాస్ సొసైటీ అందించిన గృహోపకరణాలు, కోడూరు మండల శాఖ ఛైర్మన్ వేజెండ్ల శ్రీనివాసరావు సౌజన్యంతో 25 కేజీల బియ్యం, కూరగాయలు అందించారు.

పమిడిముక్కల మండలంలో ఎనిమిది సంఘాలు ఏకగ్రీవం

పమిడిముక్కల, డిసెంబరు 14 (ఆంధ్రజ్యోతి) : మండల పరిధిలో నీటివినియోగదారుల సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా, ఏకగ్రీవంగా జరిగాయి. మండల పరిధిలో ఎనిమిది సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తహసీల్దార్ నవీన్‌కుమార్ తెలిపారు. కపిలేశ్వరపురం అధ్యక్షుడిగా కొల్లిపర వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా మైనం కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. గురజాడలో అధ్యక్షుడిగా తాతినేని రామచంద్రరావు, ఉపాధ్యక్షుడిగా బడా కరణం బేగ్, పమిడిముక్కలలో అధ్యక్షుడిగా నాదెళ్లసుబ్రమణ్యం, ఉపాధ్యక్షుడిగా కరిమికొండ వెంకటేశ్వరరావు, హనుమంతపురంలో అధ్యక్షుడిగా ఎస్.శివప్రసాద్, ఉపాధ్యక్షుడిగా సీహెచ్ పవన్‌కుమార్, మేడూరులో అధ్యక్షుడిగా మైనేని పూర్ణచంద్రరావు, ఉపాధ్యక్షుడిగా యలమంచిలి శ్రీరంగం, చోరగుడిలో అధ్యక్షుడిగా తిరుమలశెట్టి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా దాకినేని వెంకటమోహనరావు, పెనుముత్సలో అధ్యక్షుడిగా సూరపనేని రాధాకృష్ణ ప్రసాద్, ఉపాధ్యక్షుడిగా పొట్లూరి బ్రహ్మేశ్వరరావు, ఐలూరులో అధ్యక్షుడిగా కడియాల వెంకట్రామ్, ఉపాధ్యక్షుడిగా కొండిబోయిన గురవయ్య ఎన్నికయ్యారు.



హనుమంతపురం సంఘం అధ్యక్ష, ఉపాధ్యక్షులను అభినందిస్తున్న కూటమి నాయకులు